జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :361 | పేజీలు 8 | వెల : 5 | శుక్రవారం 19 సెప్టెంబర్ 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్


తారీఫ్

బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-

బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



## జీఎస్టీ సంస్కరణలు స్వాగతీస్తూ

# అసెంబ్లీ తీర్మానం

**జీఎస్టీ 2.0 సంస్కరణలతో పేదలకు ఎంతోమేలు**

**140 కోట్ల మందికి మేలు జరుగుతుంది**

**ఇలాంటి సాహసం కేవలం మోడీకే సాధ్యం**

**అసెంబ్లీలో సిఎం చంద్రబాబునాయుడు**

**అమరావతి:** జీఎస్టీ 2.0 సంస్కరణలను స్వాగతిస్తూ ఏపీ అసెంబ్లీ తీర్మానంచేసింది. ఇది పేదలకు పెద్ద ఊరట కలిగించే అంశంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దేశంలో తొలిసారిగా జీఎస్టీ 2.0 సంస్కరణలపై ఏపీ శాసనసభ తీర్మానం చేసిందని తెలిపారు. జీఎస్టీ 2.0 కొత్త శ్లాబుల వల్ల జరిగే ప్రయోజనాల గురించి శాసనసభ ద్వారా రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. తన రాజకీయ జీవితంలో మొదటిసారి ఇలాంటి జీఎస్టీ సవరణలు చూశానని చెప్పుకొచ్చారు. గతంలో డబ్బులు లేనప్పుడు ట్యాక్స్ వేసేవారని.. దీంతో ప్రజలు ఇబ్బందులు పడేవారని తెలిపారు. ఆర్థిక సంస్కరణలు, టెక్నాలజీ, సవరణలను అమలు చేయడానికి తాను ముందు ఉంటానని ఉద్ఘాటించారు. ఎవరైతే సంపద సృష్టించలేరో వారికి సంక్షేమం ఇచ్చే అర్హత లేదని చమత్కరించారు. జీఎస్టీ స్లాబ్‌లలో మార్పు వస్తే ఇబ్బందులు వస్తాయని.. ఆదాయం తగ్గుతుందని ఆర్థిక శాఖ అధికారులు తనకు మొదట చెప్పారని గుర్తుచేశారు. అయితే వారితో దేశమే తొలి ప్రాధాన్యమని .. దాని తర్వాతే ఆదాయమని తాను చెప్పానని అన్నారు. ముందు ఏపీ నుంచి అధికారులు వెళ్లి జీఎస్టీ 2.0 సంస్కరణలకు మద్దతు ఇవ్వాలని ఆదేశించినట్లు- చెప్పారు. ఐదు టైర్ల స్లాబ్‌ల నుంచి 2 స్లాబ్‌లకు జీఎస్టీని మార్చడం వల్ల 140 కోట్ల మందికి మేలు జరుగుతుందని తెలిపారు. ఈసారి అన్ని పండుగలు ఘనంగా చేసుకునే అవకాశం వస్తుందని చెప్పుకొచ్చారు. గతంలో సంక్రాంతికి కానుక ఇచ్చామని... ఈరోజు జీఎస్టీ సవరణలతో 12 శాతంలో ఉన్న వారు సున్నా శాతం జీఎస్టీ కిందకు వచ్చేస్తారని తెలిపారు. కొంతమందే ఇలాంటి జీఎస్టీ సవరణలు చేయగలుగుతారని... అలాంటి వారిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముందుంటారని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. 11 సంవత్సరాల్లో ప్రధాని మోదీ నిర్ణయాలు చూస్తే ట్యాక్స్ పేయర్స్ 130 శాతం మంది పెరిగారని వివరించారు. జీఎస్టీ బిల్లులు 207 శాతం పెరిగాయని... ఈరోజు రూ. 22.08 లక్షల కోట్ల ఆదాయం జీఎస్టీ ద్వారా వస్తోందని వెల్లడించారు. అన్ని రాష్ట్రప్రభుత్వాలకు జీఎస్టీ 2.0 సవరణలను వివరించిన తర్వాతనే ఆమోదించారని తెలిపారు. ఇంకా కొంచెం కష్టపడితే డబుల్ డిజిట్స్ సాధించే ఏ-కై-క దేశం భారతదేశమే అవుతుందని నొక్కిచెప్పారు సీఎం చంద్రబాబు. జీఎస్టీ వల్ల రూ. 2లక్షల కోట్లు- జనరేట్ అవుతుందని వివరించారు. ఎంత ఇన్సెంటివ్స్ ఇస్తున్నామో అంత ప్రభావం జీఎస్టీ 2.0 సవరణల ఒక్క నిర్ణయం వల్ల వస్తుందని అన్నారు.



# యూరియా కొరతపై వైసిపి వాయిదా తీర్మానం

**మండలిలో చర్చకు పట్టుబట్టిన వైకాపా సభ్యులు**

**గందరగోళం మధ్య పది నిమిషాలు వాయిదా**

అమరావతి: ఏపీ శాసనమండలి సమావేశాలు ప్రారంభమైన కొద్ది సేపటికే వైసీపీ సభ్యుల ఆందోళనతో వాయిదా పడింది. సభ మొదలవగానే యూరియా కొరత, గిట్టుబాటు- ధరలపై వైసీపీ వాయిదా తీర్మానం ఇచ్చింది. అయితే వైసీపీ వాయిదా తీర్మానాన్ని చైర్మన్ తిరస్కరించారు. దీంతో వైసీపీ సభ్యులు సభలో నినాదాలు చేశారు. అయితే యూరియా, గిట్టు-బాటు- ధరలపై సమయం కేటాయించాలని మంత్రి అచ్చెన్నాయుడు కోరారు. చర్చకు తమ రెడీ అంటూ సమాధానం ఇచ్చారు. ఎవరి ప్రభుత్వంలో ఏం చేశారు అనేది చర్చలో తేలుద్దామంటూ మంత్రి సవాల్ విసిరారు. యూరియా, పంటలకు గిట్టు-బాటు- ధరలపై బీఏసీ సమావేశంలో సమయం కేటాయిస్తే ఎన్ని గంటలు అయినా చర్చ చేయడానికి ప్రభుత్వం సిద్ధం అని అచ్చెన్న స్పష్టం చేశారు. అయితే మంత్రి సమాధానం చెప్పినప్పటికీ వైసీపీ ఎమ్మెల్సీలు నినాదాలు చేస్తూ చైర్మన్ పోడియం వద్ద ఆందోళనకు దిగారు. యూరియా కొరత సిగ్గు సిగ్గు అంటూ నినాదాలు చేశారు. పంటలకు గిట్టు-బాటు- ధరలు లేవంటూ సిగ్గు సిగ్గు చైర్మన్ పోడియం దగ్గర నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగారు వైసీపీ సభ్యులు. అయితే వైసీపీ ఎమ్మెల్సీలకు టీ-డీపీ ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ స్ట్రాం÷-రగ్ కౌంటర్ ఇచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వసతులు కల్పించక పోవడం సిగ్గు సిగ్గు అంటూ ప్రశ్న అడుగుతూ వ్యాఖ్యానించారు ఎమ్మెల్యే. కాగా.. బీఏసీ సమావేశంలో సమయం కేటాయిస్తే చర్చించేందుకు తాము సిద్ధం అని మంత్రి చెబుతున్నారని వైసీపీ ఎమ్మెల్సీలకు నచ్చచెప్పేందుకు చైర్మన్ ప్రయత్నించారు. అయినా వైసీపీ సభ్యులు నినాదాలు ఆపని పరిస్థితి. మరోవైపు సభలో వైసీపీ సభ్యుల నినాదాలకు పోటీగా టీడీపీ సభ్యులు కూడా నినాదాలు చేశారు. రైతు ద్రోహి జగన్ అంటూ కావలి గ్రీష్మా నినాదాలు చేశారు. ఈ క్రమంలో సభలో పరిస్థితి గందరగోళంగా మారడంతో మండలి చైర్మన్ సభను పది నిమిషాల పాటు వాయిదా వేశారు.



## మార్షల్స్ తీరు సరికాదు

**హడావిడి వ్యవహారాలపై లోకేశ్ ఆగ్రహం**

అమరావతి: ఏపీ అసెంబ్లీ లాబీల్లో మార్షల్స్ అతిప్రవర్తనపై ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చాంబర్ నుంచి మంత్రి లోకేష్ బయటకు వస్తున్న సమయంలో.. లాబీల్లో ఇతరులను తప్పుకోండి అంటూ మార్షల్స్ హడావుడి చేశారు. సభ్యుల వ్యవహారాల్లో మీకేం పని అంటూ మంత్రి లోకేష్ ప్రశ్నించారు. ఇంకా తాడేపల్లి ప్యాలెస్ పాలనలో ఉన్నామనుకుంటు న్నారా అంటూ చురకలు అంటించారు. బయటి వ్యక్తులు లోపలకు రాకుండా చూసుకోవాలి కానీ.. ఎమ్మెల్యేల వ్యవహారంలో జోక్యం చేసుకోవద్దని మార్షల్స్‌కు లోకేష్ హితవు పలికారు. గురువారం ఉదయం తొమ్మిది గంటలకు ఏపీ అసెంబ్లీ, పది గంటలకు శాసనమండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. అసెంబ్లీకి వచ్చే ముందు వెంకటపాలెంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు, టీ-డీపీ ఎమ్మెల్యేలు నివాళులు అర్పించారు. కార్మిక, పరిశ్రమలు, మోటార్ వాహనాలు, ఎస్టీలకు సంబంధించి అసెంబ్లీలో 8 చట్ట సవరణ బిల్లులు ప్రవేశపెట్టనుంది ఏపీ ప్రభుత్వం. అసెంబ్లీలో చర్చించేందుకు 22 అంశాలను సిద్ధం చేసింది ఏపీ ప్రభుత్వం.



## లిక్కర్ స్కామ్ కేసులో సిట్ కస్టడీకి మిథున్ రెడ్డి

**రెండ్రోజులు కస్టడీకి అనుమతించిన ఏసిబి కోర్టు**

విజయవాడ: ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టిస్తోన్న ఏపీ లిక్కర్ స్కాం కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది.. ఈ కేసులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మిథున్ రెడ్డిని పోలీస్ కస్టడీకి ఇస్తూ విజయ వాడలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది.. లిక్కర్ కేసులో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని 5 రోజులు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది సిట్.. అయితే, సిట్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఏసీబీ కోర్టు.. మిథున్‌రెడ్డిని రెండు రోజుల పాటు- కస్టడీకి ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది.. మిథున్ రెడ్డిని రెండు రోజుల పాటు అంటే ఈ నెల 19, 20 తేదీల్లో రెండు రోజులు కస్టడీకి ఇస్తూ ఆదేశాలు ఇచ్చింది.. ప్రస్తుతం రాజమండ్రి జైల్లో ఉన్న మిథున్ రెడ్డిని ఏసీబీ కోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 19న ఉదయం 8 గంటలకు కస్టడీలోకి తీసుకోనున్నారు.రెండు రోజుల పాటు- ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు కస్టడీకి ఇస్తూ ఆదేశాలు ఇచ్చింది ఏసీబీ కోర్టు.. గతంలో ఎంపీ మిథున్‌రెడ్డిని ప్రశ్నించిన తర్వాతే సిట్ అరెస్ట్ చేసింది.. ప్రస్తుతం ఆయన రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉండగా..రెండు రోజుల పాటు- మిథున్‌రెడ్డి నుంచి లిక్కర్ స్కాం కేసులో మరిన్ని వివరాలు రాబట్టేందుకు సిద్ధమైంది సిట్ టీ-మ్.. కాగా, ఏపీలో సంచలనం సృష్టించిన లిక్కర్ స్కాం కేసులో ఏ-4గా ఉన్నారు ఎంపీ మిథున్ రెడ్డి.. భారత ఉప రాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా ఓటు- హక్కు వినియోగించుకోవాలంటూ గతంలో మిథున్ రెడ్డి కోర్టును ఆశ్రయించగా.. షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది కోర్టు.. ఇక, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు- వేసిన అనంతరం సెప్టెంబర్ 11వ తేదీ సాయంత్రం 5గంటల లోపు రాజమండ్రి సెంట్రల్ జైలులో లొంగిపోవాలంటూ కోర్టు షరతులు విధించగా.. ఆ మేరకు ఆయన కోర్టులో లొంగిపోయిన విషయం విదితమే..



2లో..

**నేనంటే గిట్టని వారి**

## దుష్ప్రచారం

**పార్టీ మారడం,రాజీనామా చేయడం అంటూ రూమర్స్**

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వివరణ**



2లో..

## సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు అసాధ్యం

**రాహుల్ విమర్శలను ఖండించిన ఇసి**

**అబద్ధాల ప్రచారంతో అస్థిరత సృష్టించే యత్నం**

**రాహుల్ విమర్శలపై మండిపడ్డ బిజెపి నేతలు**

## యూరియా వైఫల్యం కేంద్రానిది

**ప్రభుత్వంపై బురదజల్లుతున్న బిఆర్ఎస్**

**మండిపడ్డట్ట మంత్రి సీతక్క**



2లో..


## పిల్లలకు విలువలను వారసత్వంగా ఇవ్వండి

**మహనీయుల చరిత్రలను తెలియచేయండి**

**సుభాష్ చంద్రబోస్ విగ్రహావిష్కరణలో ఈటెల**



2లో..





2లో..

# ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు

**ఇతర రాష్ట్రాల ఫోన్లు ఉపయోగింపు**

**ఒక రాష్ట్రం తరవాత మరో రాష్ట్రం**

**కాంగ్రెస్‌కు పడే ఓట్ల జాబితా గుర్తించి చర్య**

**పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాహుల్ వివరణ**

ఓట్ల తొలగింపు అంతా వ్యక్తులతో గాకుండా సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి చేస్తున్నారు. అదంతా ఒక పక్రియ ప్రకారం జరుగుతోంది. ప్రతిపక్షాలకు ఓట్లు- వేసే కమ్యూనిటీలను మరీ ముఖ్యంగా లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీనికి సంబంధించి మేం 100 శాతం ఆధారాలను గుర్తించామన్నారు. త్వరలో ఎన్నికల సంఘంపై హైడ్రోజన్ బాంబ్ పేల్చబోతున్నట్లుగా ప్రకటించినట్టుగానే గురువారం రాహుల్‌గాంధీ పేల్చారు. ఓట్ల చోరీపై గతంలో కొన్ని ఆధారాలు బయటపెట్టగా.. ఈరోజు మరిన్ని ఆధారాలను బయటపెట్టారు.



2లో..

**రాగల మూడురోజులు**

# భారీ వర్షాలు

**పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ**

**మరోమారు నగరంలో భారీ వర్షం లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన వరదనీరు వాహనదారులకు తీవ్ర ఇక్కట్లు**

# అసెంబ్లీకి రానినేతలు అవసరమా ?



తెలుగు రాష్ట్రాల్లో చాలా విచిత్రమైన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా అధికారం కోల్పోవడంతో విమర్శలే లక్ష్యంగా విపక్షంలో ఉన్న పార్టీలు వ్యవహరిస్తున్నాయి. ప్రతిపక్షహోదా ఇస్తే తప్ప అసెంబ్లీకి రానని ఎపిలో విపక్ష వైకాపా అధినేత జగన్ మొండిపట్టుతో ఉన్నారు. విపక్ష హోదా ఇవ్వండి అసెంబ్లీకి వస్తానని అంటున్నారు. ఇక తెలంగాణలో విపక్ష హోదా ఉన్నా కెసిఆర్ అసెంబ్లీకి రావడం లేదు. అధికారం ఉంటే తప్ప అసెంబ్లీలో అడుగు పెట్టేది లేదన్న ధోరణిలో ఉన్నారు. ప్రజలు ఎమ్మెల్యేగా ఎన్నుకున్న తరవాత అసెంబ్లీకి రావాల్సిందే. సమస్యలపై చర్చించాల్సిందే. అలా కాకండా జీతభత్యాలు మాత్రం ఠంచనుగా ఎత్తుకుంటున్నారు. ప్రజల సొమ్ము తింటున్న ఈ ఇద్దరు నేతలు ఇంత బాధ్యతారహితంగా ఉంటున్నారు. ఇలాంటి సమయాల్లో చట్టప్రకారం ఏం చేయాలన్నది ఆలోచన చేయాలి. ఇలాంటి వారిపై కొరడా ఝులిపిం చాలి. వారిని ఎమ్మెల్యేలుగా అనర్హులను చేయాలి. మళ్లీ ఎన్నుకోకుండా చూడాలి. ఇకపోతే అధికారంలో ఉండగా అప్పులు చేసి, విభజిత ఆంధ్రప్రదేశ్‌ను ఈ ఇద్దరూ కలిసి అప్పుల ఊబిలోకి నెట్టారు. ఇప్పుడేమో ఉన్న ప్రభుత్వాలు అప్పులు చేస్తున్నాయని గగ్గోలు పెడుతున్నారు. నిజానికి వీరు ఎందుకు అప్పులు చేశారు.. ఎందుకు దివాళా తీయించారన్న దానికి సమాధానం లేదు. దేశంలో బహుశా ఇంతగా అప్పుల బారినపడ్డ రాష్ట్రాలు లేవేమో. అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆర్థిక క్రమశిక్షణను పాటించలేదు. దీంతో ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేస్తూ అనుత్పాదక రంగాలకు విపరీతంగా దుబారా చేసారు. వీటినే అభివృద్ధి, సంక్షేమం అంటూ ఓటు బ్యాంకును పటిష్టం చేసుకునే పనిలో ఉన్నాయి. ఆర్థిక క్రమశిక్షణతో పాటు, రాజకీయ క్రమశిక్షణ కూడా పాటించకుంటే మట్టి కరచిపోతాయని గతంలో అనేక సందర్భాల్లో చూశాం. ప్రధానంగా అభివృద్ధి పేరుతో చేస్తున్న డబ్బు పందేరాలు రాష్ట్రాలను అప్పుల ఊబిలోకి నెడుతున్నాయి. ఈ అప్పుల నుంచి బయటపడే మార్గాలు కూడా కనిపించడం లేదు. అలాగే అభవృద్ధి పూర్తిగా కుంటుపడింది. ఇరు తెలుగు రాష్ట్రాల్లో విపక్షాలను దెబ్బతీయడం, విమర్శలను సహించక పోవడం వంటి చర్యలతో ఇద్దరు సిఎంలు నిరంకుశంగా పనిచేయడం ద్వారా తెలుగు రాష్ట్రాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అలాంటి రాష్ట్రాలను గాడిలో పెట్టాల్సిన ప్రస్తుత సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు మరిన్ని అప్పులు చేస్తున్నారే తప్ప ఆలోచన చేయడం లేదు. ఎపిలో జగన్ ప్రభుత్వం విపక్షాలను అణచివేయడం, కేసులు పెట్టడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో ప్రజల్లో పలచన అయి, అధికారం కోల్పోయి, అసెంబ్లీకి రానని మంకు పట్టుతో ఉన్నారు. పార్టీలను అణగదొక్కడంలో కెసిఆర్ చేసిన కృషి ఇప్పుడు ఆయనకే ఎదురు తిరిగింది. కాంగ్రెస్‌ను నామరూపాలు లేకుండా చేయాలన్న కుట్రతో చేసిన ప్రయత్నాలు బెడిసి, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా చేశారు. దీంతో ఆయనా అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేశారు. కాంగ్రెస్, బిజెపిలు తెలంగాణలో ఉనికి లేకుండా పోవాలని కెసిఆర్ వేసిన ఎత్తుగడలు ఫలించలేదు. వారి దెబ్బకు బిఆర్ఎస్ ఉనికిలేకుండా పోయింది. ఇలాంటి రాజకీయ నేతలు అవసరమా అన్నది ప్రజలు ఆలోచనచేయాలి. నిజాయితీ లేని రాజకీయ నేతలను పక్కన పెట్టడం నేర్చుకోవాలి. అసెంబ్లీకి రాని నేతలు ప్రజలకు ఏం సేవ చేస్తారో చూస్తున్నాం. అధికారంలో ఉన్నా మేలు చేయలేదు. విపక్షంలో ఉన్నా మేలు లేదని కెసిఆర్, జగన్‌లు నిరూపించారు. బెంగాల్లో కమ్యూనిస్టులు ఇదే ధోరణిలో 30 ఏళ్లపాటు రాజ్యమేలారు. తమకు తిరుగు లేదన్న ధోరణిలో వారు ప్రజల ఆశలను,ఆకాంక్షలను పట్టించుకోలేదు. తమ నిరంకుశ పాలనకు ప్రజాస్వామ్యం, అభివృద్ధి ముసుగేసారు. కానీ అక్కడా మమతా బెనర్జీ లాంటి వారు పుట్టుకుని వచ్చారు. కమ్యూనిస్టులను కూకటి వేళ్లతో పెకిలించారు. అయితే ఆమె

కూడా ఇప్పుడు అదే ధోరణిలో నిరంకుశ పాలన సాగించడంతో ఇప్పుడు మమతా బెనర్జీ పునాదులు కూడా కదులుతున్నాయి. బిజెపి అక్కడ చేస్తున్న పోరాటానికి ప్రజలు మద్దతు పలుకుతున్నారు. నిరాశా నిస్పృహలతో ఉన్న మమతా బెనర్జీ బిజెపి నేతలపై దాడులకు దిగుతోంది. ప్రజాస్వామ్యంలో నిరంకుశ విధానాలను ఎవరు అవలంబించినా పతనం తప్పదు. అది గుర్తించకపోతే మనుగడ సాగించడం కూడా అంతే కష్టం. ప్రజల మనసెరిగి ముందుకు సాగితే ఎంతకాలమైనా ప్రజలు ఆదరిస్తారు. తెలంగాణల కూడా తొలుత తెలుగుదేశం పార్టీని, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీని కోలుకోకుండా దెబ్బతీసిన కేసీఆర్, ఇప్పుడు ప్రతిపక్ష పాత్రకే పరిమితం అయ్యారు. ఇలాంటి దుస్తితి ఎదుర్కోవాల్సి వస్తుందిన ఊహించి ఉండక పోవచ్చు. పశ్చిమబెంగాల్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఏ తప్పు చేశారో తెలంగాణలో కూడా కేసీఆర్ అదే తప్పు చేసారు. పశ్చిమ బెంగాల్‌లో బలంగా ఉన్న వామపక్షాలను మమతా బెనర్జీ బలహీనపరిచారు. ఎపిలో కూడా జగన్ టిడిపిని తిట్టడం,కేసులు పెట్టడం, లేపేయడం వంటి చర్యలకు ప్రోత్సాహం ఇవ్వండం తో ప్రజలు తిరిగి టిడిపిని ఎన్నుకున్నారు. ప్రజలు మెచ్చేలా పాలన అందించినంతవరకు పాలక పార్టీకి దిగులు లేదు. అయితే ఇది విస్మరించి వ్యహరించడంవల్ల ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జగన్, కెసిఆర్‌లు గడ్డు పరిస్థితులను ఎదుర్కొం టున్నారు. వారు అసెంబ్లీకి వచ్చి తమ హయాంలో మంచిచేస్తే మంచిని చెప్పాలి. విపక్షంగా ప్రజల పక్షాన పోరాడాలి. సమస్యలపై నిలదీయాలి. కానీ అధికార పక్షం ఎదురుదాడిని తట్టుకోలేక భయంతో అసెంబ్లీకి ముఖం చటేస్తున్నారు. ఇప్పుడు భారతీయ జనతాపార్టీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోంది. బీజేపీ ఇంతలా బలం పుంజుకోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ప్రజల్లో నిరసనలు నివురుగప్పితే నాయకుడు ఏ పార్టీలో అయినా పుట్టుకుని వస్తారని గమనించడంలేదు. బిఆర్ఎస్ పార్టీలో ప్రజాస్వా మ్యాన్ని మచ్చుకు కూడా కనిపించకుండా అంతా తామే అన్నట్టుగా కెసిఆర్, కెటిఆర్ వ్యవహారాలు నడిపారు. క్షేత్రస్థాయిలో ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. అసెంబ్లీకి వెళ్లకుంటే నష్టపోయేది జగన్, కెసిఆర్‌లు మాత్రమేనని గుర్తించాలి.

## నేనంటే గిట్టని వారి దుష్ప్రచారం

నల్లగొండ: తనటే గిట్టని కొందరు వ్యక్తులు తన ప్రతిష్ఠ దెబ్బతీసేందుకు, సామాజిక మాధ్యమాల ద్వారా అవాస్తవాలు వ్యాపింపజేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వదంతులను నమ్మొద్దని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. గుంటూరులో ఓ కార్యక్రమానికి వెళ్తూ.. చిట్యాల మండలం పెద్దకాపర్తిలో కార్యకర్తలతో కలిసి ఆయన భోజనం చేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి తన రాజకీయ భవిష్యత్తుపై వస్తున్న ప్రచారంపై స్పందించారు.

అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాజీనామా చేస్తున్నానని, పార్టీ మారుతున్నానని, పార్టీ పెడుతు న్నానని ఇలా రకరకాల వార్తలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ శ్రేయస్సు దృష్ట్యా, పార్టీని బలోపేతం చేసేందుకు కొన్ని సందర్భాల్లో నా అభిప్రాయాన్ని బహిరంగంగా చెప్పాను. అలా చెప్తే తప్పేంటి?ఇవాళ కూడా ఓ ప్రైవేటు- కార్యక్రమానికి గుంటూరు వెళ్తుంటే.. మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలవడానికి వెళ్తున్నానని వదంతులు సృష్టిస్తున్నారు. నా రాజకీయ భవిష్యత్ గురించి మీడియా సమావేశం పెట్టి చెబుతా, అప్పటి వరకు ఈ దుష్ప్రచారాలు నమ్మొద్దని తెలంగాణ సమాజాన్ని కోరుతున్నానని రాజగోపాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.తన పదవికి రాజీనామా చేస్తున్నానని, పార్టీ మారుతున్నానని లేదా కొత్త పార్టీ పెడుతున్నానని జరుగుతున్న ప్రచారం వాస్తవం కాదని ఆయన స్పష్టం చేశారు. మా కుటుంబం ఎప్పటినుంచో కాంగ్రెస్ పార్టీ నేపథ్యమే ఉన్న కుటుంబం. నాకు కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ అంటే గౌరవం ఉంది. కానీ నాకు, మా కుటుంబానికి గిట్టని కొందరు వ్యక్తులు కావాలనే ఈ రకాల ప్రచారం చేస్తున్నారు. మా ప్రతిష్ట దిగజార్చేందుకే ఈ రూమర్లు సృష్టిస్తున్నారని రాజగోపాల్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకే తన వ్యాఖ్యలు ఉంటాయని, తన రాజకీయ భవిష్యత్తుపై తాను చెప్పకపోతే ఇతరుల మాటలను ఎవరు నమ్మొద్దని ఆయన హితవు పలికారు.

## సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు అసాధ్యం

న్యూఢిల్లీ: ప్రత్యేక సాఫ్ట్‌వేర్ వాడి ఓట్లను తొలగిస్తున్నారంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన విమర్శలను కేంద్ర ఎన్నికల సంఘం ఖండించింది. అదంతా నిరాధార, అసత్య ప్రచారమని వెల్లడించింది. ఆన్‌లైన్ వేదికగా ఓట్లను తొలగించడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వకుండా ఏ ఒక్కరి ఓటు తొలగించడం లేదు.. ఆన్‌లైన్‌లో మరెవరూ తొలగించలేరని కూడా వివరించింది. 2023లో అలంద్ అసెంబ్లీ నియోజవర్గంలో ఓటర్ల తొలగింపునకు విఫల ప్రయత్నాలు జరిగాయి. ఆ వ్యవహారంపై దర్యాప్తు కోసం ఎన్నికల సంఘమే ఫిర్యాదు చేసింది. రికార్డుల ప్రకారం.. అలంద్ అసెంబ్లీకి 2018లో జరిగిన ఎన్నికల్లో భాజపా అభ్యర్థి విజయం సాధించారు. 2023లో కాంగ్రెస్ నేత బీఆర్ పాటిల్ గెలుపొందారని ఈసీ వెల్లడించింది. ఇలా తొలగంపు అన్నది జరగదని కూడా ఇసి స్పష్టం చేసింది. ఇదిలావుంటే ఓట్ల తొలగింపు అంటూ రాహుల్ తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని భాజపా దుయ్యబట్టింది. రాహుల్‌కు రాజ్యాంగం, చట్టం అర్థం కావడం లేదు. 2014 నుంచి మోదీజీ సాధిస్తున్న విజయాలన్నీ నిజం కాదని ఆయన ఆరోపిస్తున్నారు. ఈ వ్యాఖ్యలు దేశ ప్రజలకు, ఓటర్లకు అవమానం. ఆయన బాంబు గురించి మాట్లాడుతున్నారు. ఈ ప్రకటనలను తీవ్రంగా ఖండిస్తున్నాను అని మాజీ కేంద్రమంత్రి రవిశంకర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ వాళు అంటున్నారు. ఆ బాంబ్ ఇలాగే ఉంటుందా..? వాళ్లు ఓటమిని చవిచూస్తున్నారు. ఈ సమయంలో వారు చేయాల్సింది దానిని అంగీకరించడం. కష్టపడి మీ స్థాయికి వస్తామనేలా వారి మాటలు ఉండాలి. అంతేకానీ దానికి బదులుగా వారు కోర్టుల జోక్యాన్ని కోరుకుంటున్నారు. లేకపోతే వేరొకరిపై నిందలు వేస్తున్నారని దిల్లీ మంత్రి మజీందర్ సింగ్ సిర్సా మండిపడ్డారు. బంగ్లాదేశ్, నేపాల్ తరహా అశాంతి భారత్‌లో సృష్టించాని రాహుల్ భావిస్తున్నారని కమలం పార్టీ నేత అనురాగ్ ఠాకూర్ విమర్శించారు. రాహుల్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ

దాదాపు 90 ఎన్నికల్లో ఓటమి చవిచూసిందని, దాంతో ఆయన అసహనం రోజురోజుకూ పెరుగుతోందని ఎద్దేవా చేశారు. క్షమాపణలు కోరడం, కోర్టు మందలింపులు ఆయనకు పరిపాటిగా మారిపోయాయని అన్నారు.

## ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు

న్యూఢిల్లీ: కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర ఆరోపణలు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి పట్టున్న ప్రాంతాల నుంచి ఓట్లను తొలగించారని విమర్శించారు. రాష్ట్రం వెలుపలి నుంచి నకిలీ లాగిన్లు, ఫోన్ నంబర్లను ఉపయోగించి ఓటర్ ఐడీలను తొలగించినట్లు వ్యాఖ్యానించారు. సాఫ్ట్‌వేర్‌ను వినియోగించి కేంద్రీకృత పద్ధతిలో ఈ చర్యలకు పాల్పడినట్లు ఆరోపించారు. ఈ మేరకు దిల్లీలో మీడియా సమావేశంలో ఆరోపణలు చేశారు. ఓట్ల తొలగింపు అంతా వ్యక్తులతో గాకుండా సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి చేస్తున్నారు. అదంతా ఒక పక్రియ ప్రకారం జరుగుతోంది. ప్రతిపక్షాలకు ఓట్లు- వేసే కమ్యూనిటీలను మరీ ముఖ్యంగా లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీనికి సంబంధించి మేం 100 శాతం ఆధారాలను గుర్తించామన్నారు. త్వరలో ఎన్నికల సంఘంపై హైడ్రోజన్ బాంబ్ పేల్చబోతున్నట్లుగా ప్రకటించినట్టుగానే గురువారం రాహుల్‌గాంధీ పేల్చారు. ఓట్ల చోరీపై గతంలో కొన్ని ఆధారాలు బయటపెట్టగా.. ఈరోజు మరిన్ని ఆధారాలను బయటపెట్టారు. మీడియా ముందు వీడియో ప్రజెంటేషన్ ఇస్తూ... ఓట్ల చోరీపై 100 శాతం ఆధారాలతో రుజువులు బయటపెడుతున్నట్లు- ప్రకటించారు. దేశ వ్యాప్తంగా లక్షలాది ఓట్లు- తొలగించాలని కొంత మంది కంకణం కట్టుకున్నారని.. దానికి ఎన్నికల సంఘం వత్తాసు పలుకుతుందని ఆరోపించారు. ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుంటే ఈసీ కళ్లప్పగించి చూస్తోందని ధ్వజమెత్తారు. ఈ రాష్ట్రంలో ఎన్నికలు అయిపోతే.. ఇంకొక రాష్ట్రంలో.. ఇలా అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల సమయానికి లక్షలాది మంది ఓట్లను తొలగిస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. ఇందుకోసం కేంద్రీకృత సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి.. కాంగ్రెస్ బూత్‌ల నుంచి ఓట్లు- తొలగించారని వివరించారు.

## పిల్లలకు విలువలను వారసత్వంగా ఇవ్వండి



హైదరాబాద్: పిల్లలకు వారసత్వంగా ఆస్తులు కాకుండా విలువలు, సంప్రదాయాలు, దేశభక్తిని నేర్పించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు. కన్నవారిని, కన్నపిల్లలను, జీవిత భాగస్వామిని చంపుకుంటున్న ఘటనలు కలచివేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన విలువలే మనల్ని ఇలాంటి దురాగతాల నుంచి కాపాడతాయని హెచ్చరించారు. ఉప్పల్ నియోజకవర్గం కాప్రాలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆత్మగౌరవం, దేశభక్తి విలువలు గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తమ ఆత్మగౌరవం కోసం ఎమ్మెల్యే పదవిని గడ్డిపోచలా వదిలివేశామని ఈటల రాజేందర్ అన్నారు. ఆత్మగౌరవం కోల్పోయి వచ్చే ఏ పదవి అయినా విలువలేనిదని ఆయన స్పష్టం చేశారు. స్వయంపాలన కోసమే తాము 20 ఏళ్లలో ఆరుసార్లు ఎమ్మెల్యేలుగా గెలిచామని గుర్తు చేసుకున్నారు. . ఈ ఘటనలు ఎక్కడో జరుగుతున్నాయని అనుకోవద్దని, అవి మన ఇంటి గడపను కూడా తట్టే అవకాశం ఉందని హెచ్చరించారు. మహనీయుల విగ్రహాలను స్థాపించడం, జయంతులు, వర్ధంతులు చేసుకోవడం కేవలం దండ వేయడానికి మాత్రమే కాదని, వారి చరిత్రను భావితరాలకు అందించడం కోసమని ఈటల అన్నారు. తెలంగాణ ప్రజల రక్త తర్పణాన్ని గుర్తుచేస్తూ, భారత స్వాతంత్య్రం కోసం లక్షల మంది చేసిన పోరాటాలను, త్యాగాలను ఆయన కొనియాడారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ గురించి మాట్లాడుతూ, ఆయన గొప్ప మేధావి అని, తన ప్రాణం భారత జాతి విముక్తి కోసమేనని పోరాడారని ప్రశంసించారు. భారతదేశంలో సాధ్యం కాకపోవడంతో వేరే దేశానికి వెళ్లి 'ఆజాద్ హింద్ ఫౌజ్'

స్థాపించి దేశం కోసం ప్రాణాలు అర్పించారని కొనియాడారు. నేటి తరానికి స్వాతంత్య్ర వేడుకల ప్రాముఖ్యత తెలియడం లేదని, వారు పుస్తకాలు చదవక, చరిత్రను తెలుసుకోలేకపోతున్నారని ఈటల రాజేందర్ విచారం వ్యక్తం చేశారు.

## యూరియా వైఫల్యం కేంద్రానిది



ఖమ్మం: ప్రజల సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా, వైరా మున్సిపాలిటీలో పర్యటించిన మంత్రి సీతక్క మాట్లాడుతూ, రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ విమర్శలు చేసి బదనాం చేస్తోందని ఆరోపించారు. యూరియా సరఫరా చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదని, రైతులను తప్పుదోవ పట్టించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ నిందలు వేస్తోందని ఆమె అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులమయం చేసిందని విమర్శించిన మంత్రి సీతక్క, తాము భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు త్వరలోనే మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను, మహిళలకు వివిధ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని కోరిన ఆమె, స్థానిక ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని తెలిపారు.

## తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష

### యూరియా సరఫరాలో నిర్లక్ష్యం

### కేంద్రమాజీమంత్రి వేణుగోపాలాచారి



ఆదిలాబాద్: యూరియా విషయంలో స్పష్టత లేని కేంద్రం, రాష్ట్రాల పట్ల నిర్లక్ష్యం వహించిందని మాజీకేంద్రమంత్రి, కాంగ్రెస్ నేత డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి అన్నారు. రాష్ట్రాల్లో రైతులు ఇబ్బందులు పడుతున్నా కేంద్రం ఇప్పటి వరకు ఏ ఒక్క ప్రకటన చేయలేదన్నారు. దీనికితోడు రాష్ట్రంలోని బిజెపి ఎంపిలు, మంత్రులు అనవసరంగా నోరు పారేసుకోవడం సరికాదన్నారు. ఇకపోతే కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులపైన, హామీలపైన స్పష్టత ఇవ్వడంలో విఫలమైన కేంద్రంపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. యూరియాపై ఎందుకు స్పష్టత ఇవ్వరని అన్నారు. ఇప్పుడు దేశంలో ఆహర కొరతకు, ధాన్యం రేట్లు పెరగడానికి కారణం ఎవరని అన్నారు. తెలంగాణ పండించిన ధాన్యాన్ని బేషరతుగా కొనివుంటే ఇవాళ ఇంతటి సంక్షోభం వచ్చి ఉండేది కాదన్నారు. ఇంతకాలం తాము సంయమనంతో వ్యవహరించామని అన్నారు. తమ ఎంపిలు పార్లమెంటులో పోరాడినా లాభం లేకుండా పోయిందన్నారు. కేంద్రం నీతి ఆయోగ్ ఏర్పాటు చేసినప్పుడు చేసిన ప్రకటనలకు తాజాగా అనుసరిస్తున్న విధానాలకు పొంతన లేకుండా ఉందన్నారు. నిధుల విడుదలలో తెలంగాణకు అన్యాయం జరుగు

తోందన్నారు. బిజెపి ఎంపిలు కూడా తప్పుదోవ పట్టించడం తగదన్నారు. తెలంగాణలో హుంకరిస్తున్న నేతలు ఈ నేలకు ఏంచేశారో చెప్పాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని వారు గుర్తించాలన్నారు. అనేక విషయాల్లో కేంద్రం తెలంగాణపై చిన్నచూపు చూస్తోందని విమర్శించారు. ఈ సమస్య తెలంగాణకు సంబంధించిందే కాదని.. దాదాపు చాలా రాష్ట్రాలకు సంబంధించిందన్నారు. ఆర్థిక సంఘం బకాయిలు, గ్రామీణాభివృద్ధి నిధులు తక్షణమే విడుదల చేయాలని కొత్త ప్రభాకర్ రెడ్డి కేంద్రాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని సూచించారు.

## శాంతియుత వాతావరణంలో దసరా ఉత్సవాలు




### పీస్ కమిటీ సమావేశంలో కలెక్టర్ పిలుపు

**విజయవాడ:** పర్వదినాలు మతసామరస్యానికి ప్రతీకలని.. ఐక్యత, సోదరభావంతో దసరా ఉత్సవాలను విజయవంతం చేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు అన్నారు. గురువారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధ్యక్షతన శాంతి కమిటీ-సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా శాంతి, సౌభ్రాతృత్వంతో ప్రతి పండగనూ జరుపుకుంటున్నామని.. ఇదే స్ఫూర్తితో దసరా ఉత్సవాల విజయవంతానికి చేయీచేయీ కలుపుదామని, జిల్లాను ఆదర్శవంతంగా నిలబెడదామని పేర్కొన్నారు. సోదరభావం, ఐక్యత సుస్థిర ప్రగతికి సోపానాలని.. ఈసారి దసరా ఉత్సవాలకు 15 లక్షల మందికి పైగా భక్తులు వివిధ ప్రాంతాల నుంచి నగరానికి వచ్చేందుకు అవకాశముందని.. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పటిష్ట ప్రణాళికతో ఏర్పాట్లు- చేస్తున్నట్లు తెలిపారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ భక్తులకు విజయవాడ పర్యటన మధురానుభూతులను మిగిల్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. శాంతి కమిటీ- స్ఫూర్తికి అనుగుణంగా ముందడుగు వేద్దామన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వదంతులు వ్యాప్తిచేసే వారిపై పటిష్ట నిఘా ఉంటు-ందని.. ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిభావంతో ప్రతి పండగనూ, ఉత్సవాలను జరుపుకుంటామని.. ఇలాంటి వాతావరణానికి ఇబ్బంది కలిగించాలని ప్రయత్నించే వారిపై డేగ కన్ను ఉంటు-ందని పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల భద్రత, పార్కింగ్ సదుపాయాలు, సీసీటీ-వీలు, డ్రోన్లతో నిఘా.. ఇలా ప్రతివిషయంలోనూ ప్రత్యేక జాగ్రత్తలతో చర్యలు

తీసుకుంటు-న్నామని వివరించారు. విజయవాడ శాంతియుత వాతావరణానికి ప్రతీక అని.. దసరా ఉత్సవాలను విజయవంతం చేయడంలో కీలక భాగస్వాములమవుతామని వివిధ మతాల పెద్దలు పేర్కొన్నారు. తమనుంచి పూర్తి సహాయసహకారాలు ఉంటాయన్నారు. బుడమేరు వరదల సమయంలో ఐక్యతా భావంతో బాధితులకు అండగా నిలిచామని.. ఇలాంటి స్ఫూర్తితోనే మున్ముందుకూడా అడుగులు వేస్తామన్నారు. సమావేశంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, డీసీపీ కేజీవీ సరిత, ఎండోమెంట్ ఏసీ ఎన్.షణ్ముగం, డీఎండబ్ల్యూ అబ్దుల్ రబ్బానీ, వివిధ మతాల పెద్దలు తదితరులు హాజరయ్యారు.




# నంద్యాల జిల్లా ఫిజియోథెరపీ సంఘానికి జాతీయ స్థాయి ఉత్తమ శాఖ పురస్కారం

**నంద్యాల జిల్లా ఫిజియోథెరపీ శాఖను అభినందించిన డాక్టర్ రవి కృష్ణలి**

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**

ఢిల్లీలో ఇండియా కాన్స్టిట్యూషన్ క్లబ్ వేదికపై గత ఆదివారం జాతీయ ఫిజియోథెరపీ సంఘం ఆధ్వర్యంలో జరిగిన మూడవ జాతీయ సదస్సులో నంద్యాల జిల్లా ఫిజియోథెరపిస్ట్ ల సంఘానికి, ఫిజియోథెరపీ పై ప్రజా అవగాహన కార్యక్రమాలు,రక్తదానం వంటి సేవా కార్యక్రమాలు,ఉచిత శిబిరాలు నిర్వహించినందుకు, జాతీయస్థాయి ఉత్తమ జిల్లా శాఖ పురస్కారం అందించారని నంద్యాల జిల్లా ఫిజియోథెరపీ సంఘం కోశాధికారి జగదీశ్వర రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.జాతీయస్థాయిలో ఆరు పురస్కారాలు అందించగా, దక్షిణ భారతదేశంలో ఈ పురస్కారానికి ఎంపికైన ఏకైక జిల్లా నంద్యాల జిల్లా ఫిజియోథెరపీ సంఘం కావడం విశేషం.

ఈ పురస్కారాన్ని పార్లమెంట్ సభ్యులు బన్సూరి స్వరాజ్, రాజీవ్ భరద్వాజ్, జాతీయ ఫిజియోథెరపీ సంఘం అధ్యక్షులు డాక్టర్ సంజీవ్ కుమార్ చేతుల మీదుగా నంద్యాల జిల్లా శాఖ తరపున డాక్టర్ కాటసాని శివ బాలి రెడ్డి, డాక్టర్ రోహిణి విజయ్ స్వీకరించారు.

సదస్సుకు హాజరైన పుదుచ్చేరి మాజీ లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడీ వీరిని ప్రత్యేకంగా అభినందించారు. డాక్టర్ రోహిణి విజయ్ మాట్లాడుతూ ఈ జాతీయ స్థాయి సదస్సుకు కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారని తెలిపారు. డాక్టర్ శివ బాలి రెడ్డి మాట్లాడుతూ ఎలైడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ నేషనల్ కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ యజ్ఞ శుక్ల ఎన్. సి.ఎ.హెచ్.పి. 2021 యాక్ట్ ప్రకారం ఫిజియోథెరపిస్టులు తమ పేరు ముందు డాక్టర్ అని పెట్టుకోవచ్చని ఈ సదస్సులో. ప్రకటించారని తెలిపారు.

ఈ సదస్సులో డాక్టర్ శివ బాలి రెడ్డి" ఫిజియోథెరపీ చికిత్సలో సైకాలజీ పాత్ర" పై పరిశోధన పత్రాన్ని సమర్పించారు. డాక్టర్ రోహిణి విజయ్ ఈ సదస్సులో ఒక వైజ్ఞానిక చర్చా కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఫిజియోథెరపీ సంఘ గౌరవ సలహాదారు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ జాతీయస్థాయి ఉత్తమ జిల్లా శాఖ పురస్కారం అందుకున్న నంద్యాల జిల్లా ఫిజియోథెరపీ సంఘ సభ్యులను అభినందించారు. భవిష్యత్తులో కూడా ప్రజా అవగాహన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. పరిశోధన పత్రం సమర్పించిన డాక్టర్ కాటసాని శివ బాలి రెడ్డిని, జాతీయ సదస్సులో వైజ్ఞానిక చర్చా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ రోహిణి విజయ్ లను ప్రత్యేకంగా అభినందించారు.

# డ్రెస్ కోడ్ లేదని ఊడిన యువతి జాబ్..

**ఆమెకు రూ.32 లక్షలు చెల్లించాలని కంపెనీకి ఆదేశాలు**

డ్రెస్ కోడ్ పాటించకపోవడం ఆ యువతి ఉద్యోగానికే ఎసరు తెచ్చింది. స్పోర్ట్ షూ వేసుకెళ్లినందుకు గాను ఆ యువతిని ఆ కంపెనీ ఉద్యోగం నుంచి తొలగించింది. అయితే అందరిలా ఆ యువతి ఆ ఉద్యోగం వదిలేసి.. మరో జాబ్ చూసుకోలేదు. తనను ఉద్యోగం నుంచి అన్యాయంగా తొలగించారని.. న్యాయపోరాటం చేసింది. చివరికి అందులో విజయం సాధించడంతో.. ఆ కంపెనీకి షాక్ తగిలింది. ఆ యువతికి పరిహారం కింద రూ.32 లక్షలు చెల్లించాలని ఉద్యోగ ట్రిబ్యునల్ ఆదేశాలు జారీ చేసింది.

ప్రైవేటు ఉద్యోగాలు అంటే ఎప్పుడు ఉంటాయో ఎప్పుడు పోతాయో తెలియదు. మనకు నచ్చకపోయినా, కంపెనీకి నచ్చకపోయినా.. ఉద్యోగం పోయేది మనదే. ఇది అందరు ప్రైవేటు ఉద్యోగులకు తెలిసిందే. అయితే కొన్ని కంపెనీల్లో ఉండే రూల్స్ అండ్ కండీషన్స్ చాలా కఠినంగా ఉంటాయి. వాటిని తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. అలా కాదని ఎవరైనా గీత దాటితే మాత్రం వేటు తప్పదు. ఇక ఒక యువతికి మాత్రం ఊహించని అనుభవం ఎదురైంది. ఉద్యోగంలో చేరిన కొత్తలోనే ఆ యువతి నిబంధనలు పాటించడం లేదంటూ సదరు కంపెనీ ఆమె ఉద్యోగాన్ని ఊడగొట్టింది. దీంతో షాక్ అయిన ఆ యువతి.. ఉద్యోగ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించగా.. ఆమెకు అక్కడ న్యాయం దొరికింది. ఆమెను ఉద్యోగం నుంచి అకారణంగా తీసేశారని గుర్తించిన ఉద్యోగ ట్రిబ్యునల్ ఆ యువతికి పరిహారం అందించాలని కంపెనీని ఆదేశించింది.

లండన్‌లో జరిగిన ఈ సంఘటన ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆఫీస్‌లో డ్రెస్ కోడ్ పాటించలేదని ఓ మహిళను ఉద్యోగం నుంచి తొలగించిన ఘటనలో ఓ కంపెనీకే పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఉద్యోగం నుంచి ఆమెను అవసరంగా తొలగించాలని గుర్తించిన ఉద్యోగ ట్రిబ్యునల్.. ఆమెకు పరిహారంగా 30 వేల పౌండ్లు అంటే మన భారత కరెన్సీలో ఏకంగా రూ.32.20 లక్షలు చెల్లించాలని ఆదేశించింది. ఎలిజబెత్ బెనాస్సీ అనే 18 ఏళ్ల యువతి 2022లో లండన్‌లోని మ్యాక్సిమస్ యూకే సర్వీసెస్‌లో ఒక ఉద్యోగానికి ఎంపికైంది.

అయితే ఆమె ఉద్యోగంలో చేరిన కొన్ని రోజులకే ఆమె డ్రెస్ కోడ్ పాటించకుండా.. ఆఫీస్‌కు స్పోర్ట్స్ షూ వేసుకు వచ్చిందని గుర్తించిన యాజమాన్యం.. ఆమెను ఉద్యోగం నుంచి తొలగించింది. దీంతో ఆమె ఉద్యోగ ట్రిబ్యునల్‌కు వెళ్లి తన గోడును వెళ్లబోసుకుంది. అయితే ఆ కంపెనీకి డ్రెస్ కోడ్ ఉందని తనకు సమాచారం తెలియదని సదరు యువతి పేర్కొంది. అంతేకాకుండా తెలియకుండా తాను స్పోర్ట్స్ షూ వేసుకుని ఆఫీస్‌కు వెళ్లినందుకు అందులోని ఓ మేనేజర్ తనను తీవ్రంగా అవమానించారని తెలిపింది.

అయితే ఎలిజబెత్ బెనాస్సీ చేసిన ఆరోపణలను సదరు కంపెనీ తీవ్రంగా వ్యతిరేకించింది. తాము నిబంధనలను అతిక్రమించి ఎలాంటి తప్పు చేయలేదని ఆ కంపెనీ పేర్కొంది. ఇరువైపులా వాదనలు విన్న ఉద్యోగ ట్రైబ్యునల్ ఎలిజబెత్ బెనాస్సీకే మద్దతుగా తీర్పును వెలువరించింది.

ఈ క్రమంలోనే అకారణంగా ఉద్యోగం తొలగించినందుకు.. ఆమెకు రూ.32 లక్షలు పరిహారం ఇవ్వాలని తెలిపింది. అయితే ఆ యువతి ఉద్యోగానికి కొత్త అని.. డ్రెస్ కోడ్ గురించి ఆమెకు పూర్తిగా తెలియకపోవచ్చని పేర్కొంది. అది పొరపాటుగా భావించి.. ఆమెకు మరో అవకాశం ఇవ్వకుండా అన్యాయంగా ఉద్యోగం నుంచి తీసేయడం తప్పు అని ఉద్యోగ ట్రైబ్యునల్ వెల్లడించింది.

# 30 సెకన్లలోనే షాపింగ్ మాల్‌ను ఖాళీ చేసిన కస్టమర్లు..

షాపింగ్ మాల్స్‌లో ఏమైనా ఆఫర్లు ఉన్నాయని తెలిస్తే చాలు అంతా ఎగబడుతుంటారు. ఉదయం నుంచే అక్కడ పడిగాపులు కాస్తూ అందరికంటే ముందు అన్నీ కొనేయాలనుకుంటారు. అలాగే అనుకున్నారు అక్కడి యువత. స్థానికంగా ఉన్న ఓ షాపింగ్ మాల్‌లో భారీ ఆఫర్ ప్రకటించగా.. ఒక్కసారిగా వందలాది మంది షాపులోకి చొరబడ్డారు. కేవలం 30 సెకన్లలోనే షాపు మొత్తాన్ని ఖాళీ చేశారు. అయితే ఆ సమయంలో తొక్కిసలాట కూడా జరిగింది కానీ అదృష్టవశాత్తు ఎవరికీ ఏమీ జరగలేదు.

పండుగలు, పబ్బాలు వస్తున్నాయంటే చాలు అనేక షాపింగ్ మాల్స్ అదిరిపోయే ఆఫర్లు పెడుతూ కస్టమర్లను ఆకర్షిస్తుంటారు. వాటిని అందిపుచ్చుకోవడానికి ప్రజలు కూడా పెద్ద ఎత్తున తరలి వెళ్తూ.. రచ్చ రచ్చ చేస్తుంటారు. ఎంత మంది ఉన్నా సరే తోసుకుంటూ వెళ్లి మరీ నచ్చినవి కొనుక్కుంటారు. అంత మందిలో తమకు ఏమైనా అవుతుందన్న భయం కంటే కూడా.. ఆఫర్ ఎక్కడ మిస్ అయిపోతామేనని ఎక్కువగా జంకుతుంటారు. సేమ్ ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది ఆస్ట్రేలియాలో. కాకపోతే గంటల తరబడి వేచి చూడకుండా అర నిమిషంలోనే ఆ షాపును మొత్తం ఖాళీ చేసేశారు.

ఆస్ట్రేలియా పెర్త్‌లోని "స్ట్రీట్ ఎక్స్" షాపు యజమాని డేనియల్ బ్రాడ్ షా.. ప్రతీ పండుగకు అదిరిపోయే ఆఫర్ ప్రకటిస్తూ.. వినియోగదారులను ఆకర్షిస్తూ ఉంటారు. ముఖ్యంగా ఆయన పెట్టే ఆఫర్లు చాలా ప్రత్యేకంగా ఉంటాయి. అందుకే ఆ షాపింగ్ మాల్‌లో ఎప్పుడు, ఎలాంటి ఆఫర్ పెట్టిన అక్కడి ప్రజలు అస్సలే మిస్ చేసుకోరు. అయితే క్రిస్మస్,



బాక్సింగ్ డే సందర్భంగా డిసెంబర్ 26వ తేదీ రోజు డేనియల్ బ్రాడ్ షా.. ఓ అద్భుతమైన ఆఫర్ ప్రకటించారు.

ఆఫర్ అనగానే తక్కువ ధరకే వస్తువులన్నీ ఇస్తున్నారేమో అనుకుంటున్నారమో అంతకు మించిన ఆఫర్ ఇది. ఎవరికి నచ్చిన వస్తువులు వాళ్లు తీసుకుని డబ్బులు కట్టకుండానే ఇంటికి వెళ్లిపోవచ్చు. డేనియల్ బ్రాడ్ షా ప్రకటించిన ఈ ఆఫర్ తెలుసుకున్న ప్రజలు ఉదయమే ఆ షాపింగ్ మాల్ వద్దకు వచ్చారు. వారందరినీ వీధి చివరన నిలబెట్టిన డేనియల్ బ్రాడ్ షా.. షాపింగ్ మాల్ ఓపెన్ చేయగానే వెళ్లమన్నారు. దీంతో వాళ్లంతా ఒక్కసారిగా పరుగులు పెట్టారు. ఈక్రమంలోనే తొక్కిసలాట కూడా జరిగింది. అనేక మంది కింద పడిపోయారు. అయినా అదేం పట్టించుకోకుండా వెంటనే లేచి షాపులోకి పరుగులు పెట్టారు.

కేవలం అర నిమిషంలోనే అక్కడి ప్రజలంతా ఆ బట్టల దుకాణాన్ని ఖాళీ చేశారు. అనేక రకాల బట్టలతో పాటు మరెన్నో

**ఆస్ట్రేలియా పెర్త్‌లోని "స్ట్రీట్ ఎక్స్" షాపు యజమాని డేనియల్ బ్రాడ్ షా.. ప్రతీ పండుగకు అదిరిపోయే ఆఫర్ ప్రకటిస్తూ.. వినియోగదారులను ఆకర్షిస్తూ ఉంటారు. ముఖ్యంగా ఆయన పెట్టే ఆఫర్లు చాలా ప్రత్యేకంగా ఉంటాయి. అందుకే ఆ షాపింగ్ మాల్‌లో ఎప్పుడు, ఎలాంటి ఆఫర్ పెట్టిన అక్కడి ప్రజలు అస్సలే మిస్ చేసుకోరు. అయితే క్రిస్మస్, బాక్సింగ్ డే సందర్భంగా డిసెంబర్ 26వ తేదీ రోజు డేనియల్ బ్రాడ్ షా.. ఓ అద్భుతమైన ఆఫర్ ప్రకటించారు.**

వందల వస్తువులను దోచేశారు. కేవలం 30 సెకన్లలోనే షాపు ఖాళీ అవ్వడం చూసి యజమాని డేనియల్ బ్రాడ్ షా కూడా షాక్ అయ్యారు. ఇదిలా ఉండగా.. అంతమంది ప్రజలు షాపు ముందు ఉండడం చూసిన పోలీసులు హుటాహుటిన అక్కడకు చేరుకున్నారు. ఏమైందని ప్రశ్నించగా.. డేనియల్ ప్రకటించిన ఆఫర్ గురించి తెలుసుకున్నారు. తొక్కిసలాట జరిగిందని గుర్తించి.. డేనియల్‌ను విచారించారు. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని చెప్పగా పోలీసులు వెనుదిరిగారు.

ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతుండగా.. నెటిజెన్లు షాక్ అవుతున్నారు. రేయ్ ఎవర్రా మీరంతా అని కొందరు, ఆస్ట్రేలియాలో కరువ్ బ్యాచ్ అంటూ మరికొందరు తమ మనసులోని భావాలను కామెంట్ల రూపంలో వెల్లడిస్తున్నారు. ఓ నెటిజెన్ అయితే.. ఆఫర్ అంటే చాలు ఇండియా అయినా ఇంకేదేశమైనా ఇలాగే మారిపోతుందంటూ రాసుకొచ్చారు.

# పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక వైద్య శిబిరాలు.కమిషనర్ ఎన్.మౌర్య



నగరపాలక సంస్థ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల పరిరక్షణ కొరకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో భాగంగా నగరపాలక సంస్థ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను గురువారం ఉదయం కమిషనర్ ప్రారంభించారు. కార్మికులకు అందిస్తున్న వైద్య సేవల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో భాగంగా అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం సూచించిన మూడు థీమ్ లతో కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి నిత్యం చెత్త పూడ్చుడం, కాలువలు శుభ్రం చేయడం వంటి పనులు చేస్తుంటారని, వారికి ఆరోగ్యపరమైన సమస్యలు రాకుండా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వైద్య శిబిరాల్లో బి. పి, షుగర్, క్యాన్సర్, దంత పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఏమైనా ఎక్కువగా మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రులకు పంపుతామని తెలిపారు. పది రోజుల పాటు నిర్వహించే ఈ వైద్య శిబిరాల్లో కార్మికులు అందరూ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. అందరి ఆరోగ్య పరిస్థితులను రికార్డు చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో ప్రజలందరూ పాల్గొని పరిసరాల పరిశుభ్రతతో పాటు పచ్చదనం పెంచేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ వైద్య శిబిరాల్లో డి.ఎం.అండ్ హెచ్.ఓ. బాలకృష్ణ నాయక్, డి.పి.ఎం.ఓ. శ్రీనివాస్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.మధు, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ షాకిస్తున్న బంగారం ధరలు..

భారతీయులకు బంగారం అంటే ఎంత ఇష్టమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ముఖ్యంగా భారతీయ మహిళలు.. పెళ్లిళ్లు, పండగలు, ఇతర వేడుకల సమయాల్లో బంగారు ఆభరణాలు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ఈ క్రమంలో డిమాండ్ కూడా ఉంటుంది. అయితే బంగారం ధరలే తరచుగా మారుతుంటాయి. ఇది అంతర్జాతీయ విపణికి అనుగుణంగా ట్రేడవుతుంటుందని చెప్పొచ్చు. అక్కడ పెరిగితే ఇక్కడా పెరుగుతుంది. అక్కడ తగ్గితే ఇక్కడా తగ్గుతుంది. అంతర్జాతీయ మార్కెట్లో, అదే విధంగా బంగారం, వెండి రేట్లు ఇప్పుడు తీవ్ర హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. ఇటీవల యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వరుసగా మూడో సారి వడ్డీ రేట్లను తగ్గించినప్పటి నుంచి.. గోల్డ్ రేట్లు అంతలా తగ్గట్లేదు. ఈ క్రమంలోనే ఇప్పుడు వరుసగా 3 రోజుల్లో స్వల్పంగా పెరుగుకుంటూ వచ్చాయి.ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో చూస్తే పసిడి ధర ఒక్కరోజు రూ. 250 పెరిగి 22 క్యారెట్లపై తులం రూ. 71,500 వద్ద కొనసాగుతోంది. అంతకుముందు కూడా వరుసగా రెండు రోజుల్లో రూ. 250, రూ. 100 చొప్పున పెరిగింది. ఇక 24 క్యారెట్ల బంగారం ధర విషయానికి వస్తే.. రూ. 270 పెరగడంతో ప్రస్తుతం 10 గ్రాములకు రూ. 78 వేలు పలుకుతోంది. ఇక్కడ దీనికి ముందు రెండు రోజులు రూ. 280, రూ. 100 చొప్పున పెరిగాయి. ఇదే సమయంలో దేశ రాజధాని ఢిల్లీ నగరంలో కూడా గోల్డ్ రేట్లు పెరిగాయి. ఒక్కరోజే రూ. 250 పెరగడంతో ప్రస్తుతం 22 క్యారెట్ల పసిడి ధర తులం రూ. 71,650 కి చేరింది. 24 క్యారెట్ల పుత్తడి ధర 10 గ్రాములు రూ. 78,150 వద్ద ఉంది.

# ఎప్పుడెప్పుడు విత్ డ్రా చేయొచ్చు?



సంఘటిత రంగంలో పనిచేసే ఉద్యోగులకు పీఎఫ్ అకౌంట్ ఉంటుందన్న సంగతి తెలిసిందే. ఈపీఎఫ్ ఫండ్స్ అనేది రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ఉద్దేశించిందే అయినప్పటికీ.. మధ్యలో కొన్ని అవసరాలకు కొంత మొత్తంలో డబ్బు విత్‌డ్రా చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. విద్య, వైద్యం, వివాహం, ఇల్లు నిర్మాణం వంటి సందర్భాల్లో పాక్షికంగా క్యాష్ విత్‌డ్రా చేసుకోవచ్చు. ఎప్పుడెప్పుడు.. ఎంత తీసుకోవచ్చునేది ఇప్పుడు చూద్దాం.

ఎప్పుడెప్పుడు డబ్బులు తీసుకోవచ్చు.. ఎంతొస్తాయి. ఇలా క్లారిటీ ఉందా.? పీఎఫ్ గురించి అన్ని వివరాలు తెలుసుకోవాలి. అన్నింటిపై అవగాహన పెంచుకోవాలి. సంఘటిత రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులకు పీఎఫ్ ఖాతా ఉంటుంది. దీనిని ఈపీఎఫ్ఓ నిర్వహిస్తుంటుంది. కంపెనీ ప్రతి నెలా మీ జీతంలో నుంచి 12 శాతం పీఎఫ్ అకౌంట్లో వేస్తుంది. కంపెనీ కూడా ఇంతే మొత్తం యాడ్ చేయాలి. ఇందులో పీఎఫ్ అకౌంట్లోకి 3 శాతానికిపైగా వెళ్తుంది. మరో 8 శాతానికిపైగా ఈపీఎస్ అకౌంట్లో యాడ్ అవుతుంది. ఇక ప్రతి ఆర్థిక సంవత్సరం చివర్లో.. పీఎఫ్ నిధులపై కేంద్రం వడ్డీ అందిస్తుంది. ప్రస్తుతం 8.25 శాతం వడ్డీ వస్తుంది. ఈపీఎఫ్‌లో జమవుతున్న నగదు మొత్తం.. రిటైర్మెంట్ కోసం ఉద్దేశించిందే అయినప్పటికీ చందాదారులు కొన్ని సందర్భాల్లో పూర్తిగా లేదా పాక్షికంగా నగదు విత్‌డ్రా చేసుకునే అవకాశం కల్పిస్తోంది. వైద్య చికిత్సలు, ఇంటి రెనోవేషన్, వివాహం, చదువులు వంటి సందర్భాల్లో ఈ నిధుల నుంచి డబ్బులు తీసుకోవచ్చు. దీని గురించి చూద్దాం. ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా పీఎఫ్ విత్‌డ్రా చేసుకోవచ్చు.

ఆన్‌లైన్ విత్‌డ్రా కోసం మీ దగ్గర యూఏఎన్ నంబర్, పాస్‌వర్డ్ ఉండాలి. ఇది యాక్టివేషన్లో

ఉండాలి. కేవైసీ పూర్తి చేసి ఉండాలి. ఇ-నామినేషన్ ఫైల్ చేసి ఉండాలి. మొబైల్ నంబర్ కూడా అప్డేట్‌లో ఉండాలి. ఆధార్ సీడింగ్ పూర్తి చేసి ఉండాలి. ఇవన్నీ కచ్చితంగా ఉంటేనే.. విత్‌డ్రా కుదురుతుంది. ఆఫ్‌లైన్‌లో అయితే నేరుగా ఈపీఎఫ్ఓ కార్యాలయానికి వెళ్లి ఫారం నింపి.. రిలేటెడ్ డాక్యుమెంట్స్ సమర్పించి సబ్మిట్ చేయాల్సి ఉంటుంది.

ఉద్యోగం నుంచి రిటైర్ అయినప్పుడు.. రెండు నెలలు లేదా అంతకంటే ఎక్కువ కాలం నిరుద్యోగిగా ఉన్నప్పుడు పూర్తి మొత్తం విత్‌డ్రా చేసుకోవచ్చు. రిటైర్మెంట్ కంటే ముందే ఉద్యోగి మరణిస్తే.. కుటుంబసభ్యులు పీఎఫ్ విత్‌డ్రా చేసుకోవచ్చు.

# మస్క్, ట్రంప్ మద్దతుదారుల మధ్య చిచ్చు..!



నవంబరులో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించారు. తొలిసారి ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు కంటే ఇప్పుడు వారి పట్ల సానుకూలత ప్రదర్శిస్తున్నట్టు అవగతమవుతోంది. చట్టబద్ధమైన వలసలకు మస్క్ మద్దతు ఇస్తుంటే.. రిపబ్లికన్ పార్టీలోని ట్రంప్ మద్దతుదారులు దీన్ని వ్యతిరేకిస్తున్నారు.

ఇమ్మిగ్రేషన్ అంశం అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ పార్టీ... ఎలాన్ మస్క్ మధ్య చిచ్చు రేపుతోంది. చట్టబద్ధమైన వలసలకు మస్క్ మద్దతు ఇస్తుంటే.. రిపబ్లికన్ పార్టీలోని ట్రంప్ మద్దతుదారులు అమెరికా ఫస్ట్ అనే నినాదానికి కట్టుబడి ఉన్నారు. దాంతో వివాదం మొదలైంది. ఈక్రమంలో ఎలాన్ మస్క్ ఎక్స్ (ట్విట్టర్)లో పెట్టి పోస్ట్ మరింత అగ్గి రాజేసింది. ధిక్కరించే మూరు?లను రిపబ్లికన్ పార్టీ నుంచి తొలగించాలని ఘాటుగా ట్వీట్ చేశారు. అమెరికాకు 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న ప్రమాణస్వీకారం చేయనున్నారు.

ఈ క్రమంలో తన కార్యవర్గంలోకి పలువుర్ని తీసుకుంటున్నారు. వీరిలో భారతీయ అమెరికన్లు సైతం ఉన్నారు. ఇప్పటివరకు ఐదుగురు భారతీయులను తన యంత్రాంగంలో నియమించారు. అయితే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై శ్వేతసౌధం సీనియర్ పాలసీ సలహాదారుగా శ్రీరామ్ కృష్ణన్‌ను ఎంపిక చేయడం విమర్శలకు దారితీసింది. నైపుణ్యం కలిగిన విదేశీ వృత్తినిపుణుల కోసం గ్రీన్‌కార్డుల విషయంలో ఉన్న పరిమితులను ఎత్తివేయాలని గతంలో శ్రీరామ్ డిమాండ్ చేశారు. దీంతో శ్రీరామ్ నియామకాన్ని ట్రంప్ మద్దతుదారుల తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది.

దక్షిణాఫ్రికా పౌరుడైన ఎలాన్ మస్క్.. అమెరికాకు హెచ్-1బీ వీసాపై వలస వచ్చారు. ప్రతిభ ఎక్కడున్నా దానిని అందిపుచ్చుకోవాలని ఎప్పుడూ అంటూ ఉంటారు. "మీ టీమ్ విజయం సాధించాలంటే.. అద్భుతమైన ప్రతిభావంతులు ఎక్కడున్నా మన టీమ్‌లో చేర్చుకోవాలి" అని ఓ సందర్భంలో అన్నారు. భారతీయ అమెరికన్ వివేక్ రామస్వామి సైతం మస్క్ వాదనను సమర్థిస్తారు. భారత్ నుంచి వలసవచ్చిన కుటుంబంలో జన్మించిన ఆయన... అమెరికా సంస్కృతిలో ఉన్న లోపాలను ఎత్తి చూపారు. లోటుపాట్లు ఉన్న ఈ కల్చర్ అత్యుత్తమ ఇంజినీర్లను తయారుచేయడం లేదని.. అందు కారణంగా దిగ్గజ సంస్థలన్నీ విదేశాల నుంచి నైపుణ్యం కలిగిన వ్యక్తులను నియమించ కుంటున్నాయనే అర్థంలో విమర్శలు చేశారు. అయితే, రిపబ్లికన్ పార్టీకి చెందిన సౌత్ కరోలినా మాజీ గవర్నర్ నిక్కీ హేలీ భిన్నంగా స్పందించారు. 'నేను సౌత్ కరోలినా గవర్నర్‌గా ఉన్నప్పుడు నిరుద్యోగిత రేటు 11 నుంచి 4 శాతానికి తగ్గిపోయింది.. విదేశీ ఉద్యోగులకు బదులు పెట్టుబడులను మాత్రమే ఆహ్వానించాం కాబట్టే అది సాధ్యమైంది... కొత్త ఉద్యోగాల కోసం నైపుణ్య శిక్షణ ఇవ్వడం వల్ల ఇప్పుడు విమానాలు, ఆటోమొబైల్ రంగాల్లో రాణిస్తున్నారు. సాంకేతికంగా బలోపేతం చేయాలని అనుకుంటే ముందు విద్యా రంగంపై దృష్టిపెట్టాలి.. అంతేగానీ అమెరికన్లను తక్కువ అంచనా వేయొద్దు' అని రామస్వామి వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఎలాన్ మస్క్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. కాగా, ఇమ్మిగ్రేషన్‌పై ట్రంప్ అస్థిరమైన వైఖరి గందరగోళానికి గురిచేస్తోంది. మొదటిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు హెచ్-1బీ వీసాలపై కఠిన ఆంక్షలు విధించారు. అయితే, ఇటీవల ఆయన ప్రకటనలు చూస్తే వలసదారుల విషయం ఆయన సానుకూల వైఖరి ప్రదర్శిస్తున్నట్టు అర్థమవుతోంది. ఈ ఏడాది ఆరంభంలో పోడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో.. అమెరికా యూనివర్సిటీలు విదేశీ గ్రాడ్యుయేట్‌లకు గ్రీన్ కార్డులను మంజూరు చేయడానికి మద్దతు ఇచ్చారు. దీంతో ఇమ్మిగ్రేషన్ విధానంలో అనిశ్చిత నెలకుంది.





# డ్రై ఫ్రూట్స్ తింటే..

ఈ రోజుల్లో అధిక బరువు కారణంగా ఇబ్బంది పడేవారి సంఖ్య పెరుగుతోంది. చాలా మంది బరువు తగ్గడానికి.. కఠిన ఆహార నియమాలు పాటిస్తూ ఉంటారు. కొందరు తినడం మానేసి కడుపు కాల్చుకుంటుంటే.. మరికొందరు రుచి లేని ఆహారం తింటూ ఇబ్బంది పడుతుంటారు. కడుపు కాల్చుకోకుండా, టేస్టీ ఫుడ్ తింటూ కూడా బరువును తగ్గించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. ఆ కోవకు చెందినవే డ్రై ఫ్రూట్స్. బరువును తగ్గించడానికి, కంట్రోల్‌లో ఉంచడానికి డ్రై ఫూట్స్ తోడ్పడతాయని నిపుణులు చెబుతున్నారు. డ్రై ఫూట్స్‌లోని మినరల్స్, విటమిన్స్, మంచి కొవ్వులు.. బరువును తగ్గించడానికి సహాయపడతాయి.

బరువు ఎలా తగ్గిస్తాయి.. మన డైట్‌లో డ్రై ఫ్రూట్స్ చేర్చుకుంటే.. మెటబాలిక్ రేట్ మెరుగుపడుతుంది. వీటినిలోని మినరల్స్, ఎంజైమ్స్, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి.. ఇవన్నీ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి. ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థ అధిక జీవక్రియ రేటుకు దారితీస్తుంది, ఫలితంగా శరీరంలో వేడి ఉత్పత్తి పెరిగి.. శక్తి వ్యయం పెరుగుతుంది. డ్రైఫ్రూట్స్ మన ఆహారంలో చేర్చుకుంటే.. ఎక్కువ సేపు కడుపును నిండుగా ఉంచుతాయి. వీటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది మీ కడుపును ఎక్కువ సేపు నిండుగా ఉంచుతుంది, అతిగా తినకుండా నిరోధిస్తుంది. డ్రై ఫ్రూట్స్ శరీరంలోని కొవ్వుగా నిల్వ ఉన్న కేలరీల సంఖ్యను తగ్గించడానికి తోడ్పడతాయి. మీరు బరువు తగ్గాలనుకుంటే.. ఏ డ్రైఫ్రూట్స్ తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.







ఎండుద్రాక్ష.. ఎండుద్రాక్ష తరచు మీ ఆహారంలో చేర్చుకుంటే.. బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది. నానబెట్టిన ఎండుద్రాక్షలు తీసుకుంటే.. ఇంకా ప్రభావవంతంగా పని చేస్తాయని అంటున్నారు. ఇవి స్వీట్ క్రేవింగ్స్‌ను తగ్గిస్తాయి, రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుతాయి. ఎండుద్రాక్షలో సోడియం తక్కువగా ఉంటుంది. అయోడిన్, ఫైబర్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి బరువును కంట్రోల్‌లో ఉంచడానికి ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. డ్రై అంజీర్‌లో ఫైబ్ కంటెంట్ అధికంగా ఉంటుంది. ఇది కడుపును ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది, జీర్ణక్రియకు సహాయపడుతుంది.తద్వారా చిరుతిండ్లు ఎక్కువగా తినకుండా నిరోధిస్తుంది. అంజీర్‌లోని పోషకాలు..జీవక్రియ రేటును ప్రోత్సహిస్తాయి. వీటిలో సమృద్ధిగా ఉండే.. ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్స్ వ్యాయామం చేసే సమయంలో ఎక్కువ కేలరీలను బర్న్ చేయడానికి తోడ్పడతాయి. వీటిలోని ఫైబర్, పొటాషియం.. హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి, శరీరంలో నీటి నిలుపుదలను తగ్గిస్తాయి. తాజా పండ్ల కంటే క్యాలరీలు తక్కువగా ఉంటాయి.

బాదం.. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. ఆరోగ్యాన్నిచ్చే మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. కొలెస్ట్రాల్ ఉండదు. విటమిన్-ఇ శాతం ఎక్కువే. ఇవన్నీ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బాదంలోని మెగ్నీషియం రక్తంలోని చక్కెరల్ని అదుపు చేస్తుంది. తద్వారా ఆహారం ఎక్కువగా తినాలన్న కోరిక తగ్గుతుంది. ఖర్జూరంలో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఫైబర్ మిమ్మల్ని ఎక్కువ కాలం నిండుగా ఉంచుతుంది. మీరు అతిగా తినకుండా నిరోధిస్తుంది. ఖర్జూరంలోని విటమిన్ శక్తిని పెంచుతుంది. ప్రొటీన్లు, క్యాల్షియం, ఇనుము, పొటాషియం, మెగ్నీషియం, కాపర్.. ఎ, బి1, బి2.. వంటి విటమిన్లు, ఫ్రక్టోజ్, సెల్యులోజ్, ఫైబర్, ఎలక్ట్రోలైట్స్, ఫాస్ఫరస్, ఐరన్ వంటి పోషకాలు ఉంటాయి.





# మైదా, వరి పిండి బదులు..!

మనం ఇంట్లో ఎక్కువగా వరి పిండి, గోధుమ పిండి, మైదా ఎక్కువగా వాడుతుంటాం. చపాతీ, దోశలు, పిండి వంటలు చేయడానికి ఎక్కువగా పిండ్లే ఎక్కువగా వాడుతుంటారు. ఇక మైదాతో బిస్కెట్లు, బ్రెడ్లు, పఫ్‌లు, రోల్స్, నూడుల్స్, మంచూరియా ఇలా ఏది చూసినా అదే. మైదాలాంటి రిఫైండ్ పిండితో చేసిన పదార్థాలు దీర్ఘకాలిక వ్యాధులకు కారణవుతాయి. దీని వల్ల జీర్ణవ్యవస్థ దెబ్బతినడమే కాక గుండె సంబంధిత జబ్బులు, క్యాన్సర్ తదితర ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అంతేకాదు.. వరి, గోధుమ పిండిని మితంగానే తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. పోషకాల కంటెంట్, ఫైబర్ అధికంగా ఉండే.. పిండిని మన ఆహారంలో చేర్చుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఎక్కువ పోషకాలు, గ్లూటెన్ ఫ్రీ , ఫైబర్ ఉండే తృణధాన్యాల పిండ్లు మన ఆహారంలో చేర్చుకోవాలని అంటున్నారు. శనగపిండి... శనగలు ప్రొటీన్ స్టోర్ హౌస్. అంతేకాదు వీటిలో ఎ,సి,బి6,పోలేట్,నియాసిన్, థైమీన్,మాంగనీస్, ఫాస్పరస్, ఐరన్, కాపర్ లాంటి విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఇది గ్లూటెన్ ఫ్రీ, బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచుతుంది. ఇందులో ఉండే ఫైబర్‌తో మలబద్దకం సమస్య రాదు. పొట్టలోని బ్యాక్టీరియాను ఆరోగ్యంగా ఉంచుతుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. గుండె జబ్బులు రాకుండా చూడటమే కాదు.. బీపీని అదుపులో ఉంచుతుంది. మీరు వరి, మైదాకు బదులుగా శనగపిండిని వాడొచ్చు. క్వినోవా పిండిలో మన శరీరానికి కావాల్సిన తొమ్మిది రకాల అమైనో యాసిడ్స్ ఉంటాయి. వీటితో పాటు ప్రొటీన్ పుష్కలంగా ఉంటుంది. వీటితో పాటు మెగ్నీషియం, కాపర్ వంటి మినరల్స్ ఉంటాయి. ఇవి ఎముక ఆరోగ్యానికి, జీవక్రియల పనితీరును మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. పైగా ఇందులో గ్లూటెన్ ఉండదు. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతాయి. బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది. ఓట్స్‌లో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, కార్బోహైడ్రేట్స్ ఎక్కువ. ఇవి త్వరగా అరగవు. దీంతో ఎక్కువ సమయం ఆకలనిపించదు. దీంతో త్వరగా బరువు తగ్గుతారు. మైదా, వరి పిండికి బదులుగా ఇది మీ ఆహారంలో చేర్చుకుంటే.. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బ్రౌన్ రైస్ పిండి గ్లూటెన్ ఫ్రీ. దీనిలో మెగ్నీషియం, ఫాస్పరస్ విటమిన్ బి వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. ఇది జీర్ణక్రియలో సహాయపడుతుంది. బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది. బాదం పిండిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు, విటమిన్ ఇ పుష్కలంగా ఉంటాయి. ఇందులో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది, బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది. కొబ్బరి పిండిలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది, రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి సహాయపడుతుంది.







# ఈ టీ తాగితే షుగర్ కంట్రోల్ అవుతుందట..













చాలా మందికి ఉదయాన్నే టీ, కాఫీ తాగే అలవాటు ఉంటుంది. అయితే, ఈ టీల కంటే కొన్ని టీలు తాగడం వల్ల హెల్త్ చాలా బావుంటుంది. అదే బ్లాక్ టీ. మరి బ్లాక్ టీ తాగడం వల్ల కలిగే లాభాలు ఏంటో తెలుసుకోండి. రెగ్యులర్ టీ, కాఫీల బదులు ఈ టీ తాగితే షుగర్ కంట్రోల్ అవుతుందట.. టీ లేనిదే చాలా మందికి గడవదు. కానీ, ఉదయాన్నే తాగితే జీర్ణ సమస్యలు వంటివి వస్తాయి. మరి అలా కాకుండా టీ తాగినా ఎలాంటి సమస్యలు రావొద్దొంటే హెల్దీ టీలకి షిఫ్ట్ అవ్వాల్సిందే. అందులో డార్క్ టీ కూడా ఒకటి. ఈ టీ తాగితే బ్లడ్ షుగర్, దయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. పూర్తి వివరాలు తెలుసుకోండి. బ్లాక్ టీ.. బ్లాక్ టీ అనేది ఆక్సీకరణ చెందిన ఆకులతో తయారైన టీ. ఇది చైనాకి చెందిన ట్రీ. బ్లాక్ టీ ఆక్సీకరణ చేసిన టీ. గ్రీన్ అలా కాదు. దీనిని ఆక్సీకరణ కాని టీ. రెగ్యులర్‌గా ఈ టీ తాగితే ప్రీ డయాబెటిస్ వచ్చే ప్రమాదం 53 శాతం తక్కువగా ఉందని, అదే విధంగా టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం 47 శాతం తగ్గిందని పరిశోధకులు చెబుతున్నారు. దీనికి వయస్సు, లింగం, జాతి, బాడీమాస్ ఇండెక్స్ వంటి వాటిని కూడా పరిగణనలోకి తీసుకున్నారు. అయితే, మీరు టీ తాగినప్పుడు అందులో చక్కెర, తేనె వంటి వంటి ఎలాంటి స్వీటెనర్స్ వాడొద్దు. పరిశోధనల్లో.. కొన్ని అధ్యయనాల్లో పాల్గొన్న 1,923 మందికి 436 మందికి డయాబెటిస్ ఉంది. 352 మందికి ప్రీడయాబెటిస్ ఉంది. 1, 135మందికి సాధారణ రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు ఉన్నాయి. టీ తాగడం వల్ల రక్తంలో షుగర్ లెవల్స్ తగ్గినట్లుగా గుర్తించారు. షుగర్ తగ్గడం.. అధ్యయనాల ప్రకారం డార్క్ టీ తాగితే దయాబెటిస్ ప్రమాదం తగ్గడం, ఇన్సులిన్ నిరోధకత పెరగడం జరుగుతుంది. కాబట్టి, మీ రక్తంలో చక్కెర కంట్రోల్ అవుతుంది. రెండోది మీ మూత్రంలో గ్లూకోజ్ విసర్జనని పెంచుతుంది. దీంతో షుగర్ కంట్రోల్ అవుతుంది. రోజూ డార్క్ టీ.. రోజూ ఈ టీ తాగితే మాత్రమం సరిపోదు. మీరు మరి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రాసెస్డ్ ఫుడ్స్ తగ్గించుకోవాలి. వీటిలో కొవ్వు, చక్కెర, ఉప్పు ఎక్కువగా ఉంటాయి. అందుకే వాటిని తగ్గించి వాటి బదులు తాజా కూరగాయలు, పండ్లు తీసుకోండి. ఇందులో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్స్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ కాంపౌండ్స్ ఎక్కువగా ఉండడంతో షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతుంది. నీరు ఎక్కువగా తాగాలి. ఈ జాగ్రత్తలు తీసుకుంటే షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతుంది.

# ఈజీగా బరువు తగ్గుతారు..







అధిక బరువు అనేది లైఫ్‌స్టైల్ సరిగ్గా లేకపోవడంతో వస్తుంది. దీని వల్ల ఎన్నో సమస్యలు వస్తాయి. కొలెస్ట్రాల్ పెరగడం, హైబీపి, పక్షవాతం, గుండెపోటు వంటి వ్యాధులు వస్తాయి. చాలా మంది బరువు తగ్గడంపై శ్రద్ధ చూపరు. ఊబకాయాన్ని సీరియస్‌గా తీసుకోరు. కానీ, ఇది అనేక సమస్యలకి కారణం. కాబట్టి, బరువు తగ్గాలి. అది ఈజీగా ఎలానో తెలుసుకోండి. మూడు వారాల్లోనే.. ఆయుర్వేద నిపుణుడు డా. దీక్షా భావ్‌సర్ ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని వెయిట్‌లాస్ రెసిపీస్ గురించి చెబుతున్నారు. మీరు ఈ ఆయుర్వేద బరువు తగ్గించే టిప్స్ ఫాలో అయితే, కేవలం 3 వారాల్లో బరువు తగ్గొచ్చు. ఆయుర్వేద నిపుణుల ప్రకారం బరువు తగ్గడాన్ని ఈజీగా చేయడంలో అల్లం నీరు హెల్ప్ చేస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి కొవ్వుని కరిగించి కార్బోహైడ్రేట్స్ జీర్ణం చేయడానికి, ఇన్సులిన్ ఉపయోగించే శరీర సామర్థ్యాన్ని ఎఫెక్ట్ చేస్తుంది. కాబట్టి, వెయిట్ లాస్ మేనేజ్‌మెంట్‌కి హెల్ప్ చేస్తుంది. సూర్యనమస్కారం.. సూర్య నమస్కార్ అనేది 12 విభిన్న యోగా భంగిమల పూర్తి చక్రం. ఇది ఎన్నో లాభాలని అందిస్తుంది. సూర్య నమస్కారం బరువు తగ్గడానికి కూడా హెల్ప్ చేస్తుంది. ఒక్కసారి సూర్య నమస్కారం సరిగ్గా చేస్తే 13.90 కేలరీలు బర్న్ అవుతాయి. కాబట్టి, రెగ్యులర్‌గా 12 సార్ల చేయాలని నిపుణులు చెబుతున్నారు. కపాలభాతి.. ప్రాణాయామం బరువు తగ్గడానికి మంచిది. ఇది నేరగా మన శరీర జీవక్రియ రేటు, ప్రేగు ఆరోగ్యం, జీవక్రియకి సంబంధించిన సమస్యలు దూరం చేసేందుకు రెగ్యులర్‌గా 10 నుంచి 15 నిమిషాల పాటు ఈ ప్రాణాయామాన్ని చేస్తే త్వరగా రిజల్ట్ ఉంటుంది. వాకింగ్.. ఉదయం, సాయంత్రం 40 నుంచి 50 నిమిషాల పాటు నడవడం వల్ల అధికబరువు తగ్గుతారు. ఎందుకంటే ఇది కేలరీలను బర్న్ చేయడానికి హెల్ప్ చేస్తుంది. రెగ్యులర్‌గా నడిస్తే పొట్టలోని కొవ్వు కరిగిపోతుంది. నిపుణులు ప్రకారం.. బరువు తగ్గడంలో డైట్ కూడా కీ రోల్ పోషిస్తుంది. మరీ ముఖ్యంగా సూర్యోదయం తర్వాత, సూర్యాస్తమయానికి ముందే తినడం వల్ల త్వరగా బరువు తగ్గుతారు. దీనిని ఇంటర్మీటెంట్ ఫాస్టింగ్ అనొచ్చు. అంటే ఉదయం 9 స్టార్ట్ చేస్తే 5 ముగించడం, 10కి తింటే 6కి లాస్ట్ మీల్, 7 అయితే, 11కి లాస్ట్ మీల్ ఉండాలి. ఇలా కొన్ని టిప్స్ పాటించడం వల్ల త్వరగా బరువు తగ్గుతారు.

# చెమట పడుతుందా..



చాలా మందికి ఏ కాలమైనా సరే చేతలు, కాళ్ళల్లో చెమట ఎక్కువగా పడుతుంది. ఇది సమస్యలా కనిపిస్తుంది. దీని వల్ల ఏ వస్తువులు పట్టుకున్నా కూడా ఇబ్బందిగా ఉంటుంది. అందుకే ఈ సమస్యని తగ్గించేందుకు ఎలాంటి టిప్స్ పాటించాలో చూద్దాం. సాధారణంగా ఎక్కువగా పరుగెత్తినా, నడిచినా, కష్టమైన బరువు మోసినా చెమటలు వస్తుంటాయి. కానీ, మరికొంతమందికి ఏం చేయకపోయినా అరచేతులు, పాదాలకు చెమటలు వస్తాయి. అలాంటి వారు బూట్లు, చెప్పులు వేసుకున్నా జారుతుంటాయి. దీని వల్ల చాలా ఇబ్బందిగా ఉంటుంది. దీనికోసం కొన్ని టిప్స్ ఫాలో అయిపోవచ్చు. అవేంటో ఇప్పుడు చూద్దాం. ముందుగా మీరు చేతులు, కాళ్ళని శుభ్రంగా క్లీన్ చేయాలి. ఇందుకోసం ఎక్కువగా హార్డ్ స్మెల్ వచ్చే సోప్స్ కాకుండా మైల్డ్ సోప్స్ వాడొచ్చు. దీని వల్ల చాలా వరకూ సమస్య తగ్గుతుంది. యాంటీ పెర్స్పిరెంట్స్.. ఇవి మెడికల్ షాపుల్లో దొరుకుతాయి. ఇవి పాదాలు, చేతుల కోసమే తయారైన ఓ లిక్విడ్. దీనికి అల్యూమినియం క్లోరైడ్ చేతులు, కాళ్ళలో చెమట ఉత్పత్తిని తగ్గిస్తుంది. ఇక కాళ్ళకి చెమట వచ్చే వారు గట్టిగా ఉండే షూ వేసుకోవడం మంచిది కాదు. వదులుగా ఉండేవాటిని తీసుకోవాలి. తేలికైన పదార్థాలతో తయారైన షూ వేసుకోవాలి. అరికాళ్ళలో చెమట వచ్చే వారు సాక్స్ ఎంచుకునేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. నీటిని పీల్చుకునే మృదువుగా కాటన్ సాక్స్‌లు వాడడం మంచిది. ఇది అదనపు చెమటను గ్రహిస్తుంది. చేతులు, కాళ్ళ నుండి అదనపు చెమటను పీల్చడానికి టాల్కమ్ పౌడర్ వాడొచ్చు. వీటితో పాటు మొక్కజొన్న పిండిని కూడా వాడొచ్చు. దీని వల్ల అదనపు తేమ తగ్గుతుంది. చేతులు, కాళ్ళు ఎక్కువగా చెమట పట్టే సమస్య ఉన్నవారు బ్లాక్ టీ వాడొచ్చు. బ్లాక్ టీ డికాషన్‌లో అరచేతులు, అరికాళ్ళని 20, 30 నిమిషాలు ఉంచండి. ఇందులో అస్ట్రింజెంట్ లక్షణాలు అరచేతులు, పాదాల్లో అధిక చెమటని తగ్గిస్తాయి. యాపిల్ సైడర్ వెనిగర్ నీటిలో మిక్స్ చేసి అందులో చేతులు, కాళ్ళు 15 నిమషాల పాటు ఉంచండి. తర్వాత క్లీన్ చేయండి.

# ఏ బిందీ పెట్టుకుంటే మంచిదంటే..



బొట్టు.. ఇంతకుముందు కాలంలో అయితే కుంకుమ పెట్టుకునే వారు. కాలం మారేకొద్దీ ఇది ఫుల్ ట్రెండీగా మారిపోయింది. ఇందులోనే ముఖాకృతిని బట్టి ఎలాంటి స్టిక్కర్స్ ఎంచుకోవాలో ఇలా తెలుసుకోండి. వీటి వల్ల మీ ఫేస్ షేప్‌ని బట్టి చక్కని బిందీని ఎంచుకోవచ్చు. బొట్టు.. ముఖానికి అందాన్నివ్వడంలో ఈ బొట్టు కీ రోల్ పోషిస్తుంది. నేడు మార్కెట్‌లో ఎన్నో రకాల, రంగుల ఆకారాల బిందీలు దొరుకుతున్నాయి. వీటన్నింటిని మీరు కూడా స్టైల్ చేయాలనుకుంటున్నారా. ఇక్కడ కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. మీ ఫేస్ షేప్‌ని బట్టి చక్కని బిందీని ఎంచుకోవాలి. అప్పుడే మంచి లుక్ వస్తుంది. మరి ఆ టిప్స్ ఏంటో చూద్దాం. మీ ఫేస్ షేప్ గుండ్రంగా ఉంది. కానీ, మీరు అలాంటి గుండ్రంగా ఉండేవాటిని ఎంచుకోవద్దు. మీరు చక్కగా పొడుగ్గా ఉండే కొన్ని బిందీలు ఎంచుకోవచ్చు. దీని వల్ల మీ లుక్ ఎలివేట్ అవుతుంది. చూడ్డానికి నీట్‌గా కనిపిస్తుంది. హార్ట్ షేప్.. ఈ ఫేస్ షేప్ ఉన్నవారి నుదురు, గడ్డం చదునుగా ఉంటుంది. కాబట్టి, వీరు కూడా గుండ్రంగా ఉండే వాటిని ఎంచుకుంటే నుదురు మరీ పెద్దగా అనిపిస్తుంది. కాబట్టి, చిన్న గుండ్రంగా ఉండే బిందీలు పెట్టుకోవాలి. డైమండ్ షేప్.. వీరికి నుదురు చిన్నగా ఉంటుంది. గడ్డం, ముఖాకృతి చక్కగా ఉంటుంది. వీరు మరీ ఎక్కువగా డిజైన్స్ ఉండేవాటి కాకుండా సింపుల్‌గా ఉండే బిందీలు పెట్టుకోవడం మంచిది.. ఓవల్ షేప్.. ఓవల్ షేప్ ఉన్నవారికి నుదురు, గడ్డం ఉండేవారికి పొడుగ్గా ఉండే బిందీల కంటే గుండ్రంగా ఉండే ఎలాంటి బిందీలైనా ఎంచుకోవచ్చు. వీరికి ఇవి సరిగ్గా సరిపోతాయి. చతురస్రాకారంగా.. చతురస్రాకారం ఫేస్ షేప్ ఉన్నవారు కూడా అన్ని డిజైన్స్ కాకుండా మంచి హైలైట్‌గా ఉండే గుండ్రని, చంద్రుని ఆకారంలో ఉన్న బిందీలు పెట్టుకోవచ్చు. దీని వల్ల మీ ముఖం చూడ్డానికి చక్కగా కనిపిస్తుంది. కొన్ని గుర్తుంచుకోవాలి.. అయితే, మ్యాచింగ్ బిందీ పెట్టుకోవడం అనేది ఇంతకు ముందు ఫ్యాషన్. ఇప్పుడు కాంట్రాస్ట్ కూడా పెట్టుకోవచ్చు. మీరు వేసుకునే డ్రెస్‌లో ఏదైనా చిన్న మ్యాచింగ్ ఉన్న కలర్ బిందీ పెట్టుకోండి. దీంతో మీ బిందీ ఎలివేట్ అవుతుంది. కాబట్టి, ఇలాంటి కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అదే విధంగా మీరు ఎప్పుడు ఒకేలా కాకుండా కొన్ని ట్రై చేస్తుండాలి. దీంతో మీకే అర్థమవుతుంది. మీకు ఎలాంటి డిజైన్స్ నచ్చుతాయో. అదే విధంగా బిందీలను కొనేటప్పుడు మంచి బ్రాండ్‌వి కొనాలి. దీంతో ఎక్కువసేపు అవి ఉంటాయి. కొన్ని బిందీలు త్వరగా ఊడిపోతుంటాయి. అలా కాకుండా ఉండాలంటే పౌడర్ రాయాలి. టాల్కమ్ పౌడర్, కాంపాక్ట్ పౌడర్ వంటివి రాయాలి. ఆ తర్వాత బిందీ పెట్టాలి. అప్పుడు ఆ బిందీ ఎక్కువసేపు ఉంటుంది.

# కొబ్బరినూనెతో..!



కొబ్బరి నూనెను కేశ సంరక్షణకు ఎక్కువగా వాడుతుంటాం. చాలా ప్రాంతాల్లో దీన్ని వంటకు కూడా వాడుతుంటారు. కొబ్బరినూనె మన డైట్?లో చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. కొబ్బరి నూనె మన నోటి పరిశుభ్రతను కాపాడుకోవడానికీ మీకు తెలుసా..? కొబ్బరి నూనెలో యాంటీమైక్రోబయల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ నోటి ఆరోగ్యాన్ని కాపాడటానికి తోడ్పడతాయి. దంత క్షయాన్ని నివారించవచ్చు.. కొబ్బరి నూనె స్ట్రెప్టోకోకస్ మ్యూటాన్స్ వంటి నోటి బ్యాక్టీరియాను నాశనం చేయడానికి సహాయపడుతుంది. స్ట్రెప్టోకోకస్ మ్యూటాన్స్ దంత క్షయానికి, కావిటీస్‌కు ఇది ప్రధాన కారణం. నోటి దుర్వాసన తగ్గిస్తుంది.. కొబ్బరి నూనెలో లారిక్ యాసిడ్ ఉంటుంది, దీనిలో యాంటీమైక్రోబయల్ గుణాలు ఉంటాయి. ఈ సంతృప్త కొవ్వు హెలికోబాక్టర్ పైలోరీ, హెలిటోసిస్ (దుర్వాసన)కి దోహదపడే బ్యాక్టీరియా వృద్ధిని నిరోధించడానికి తోడ్పడుతుంది.చిగురువాపుకు చికిత్స చేస్తుంది..కొబ్బరి నూనె చిగుళ్ల వ్యాధి, చిగుళ్లలో మంట, చికాకు కలిగించే చిగుళ్ల వ్యాధికి చికిత్స చేస్తుంది. చిగుళ్ల వాపు కారణంగా, దంత నష్టం జరిగే అవకాశం ఉంది. టూత్ సెన్సిటివిటీని తగ్గిస్తుంది.. కొబ్బరి నూనెలోని ఫ్యాటీ యాసిడ్స్‌లో యాంటీమైక్రోబయ ల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ఇవి నోటిలోని బ్యాక్టీరియాను తొలగిస్తాయి, ఫలకం ఏర్పడకుండా నిరోధిస్తాయి. కొబ్బరి నూనె.. పళ్ల సెన్సిటివిటీని కూడా తగ్గిస్తుంది. కొబ్బరి నూనెను ఉపయోగించడం వల్ల చిగుళ్లు, దంతాలు ఆరోగ్యంగా ఉంటాయి.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# విజయవాడ ఉత్సవ్ గొల్లపూడి ఎక్స్ -పో లో ఎడ్యుకేషన్ పెవిలియన్ ఏర్పాటు

విజయవాడ:-(ఉదయం న్యూస్)

ఎడ్యుకేషన్ పెవిలియన్ ఏర్పాటు పై మీడియా తో మాట్లాడిన విజయవాడ ఉత్సవ్ కమిటీ సభ్యులు, ఎడ్యుకేషన్ కమిటీ సభ్యులుఎడ్యుకేషన్ పెవిలియన్ గురించి వివరాలు తెలిపిన విజయవాడ ఉత్సవ్ కమిటీ సభ్యులు అనిల్ సుంకర, అరసవిల్లి అరవింద్ తరుపున ఎక్సెల్లా డైరెక్టర్ గొల్లా శేఖర్, ఎడ్యుకేషన్ కమిటీ సభ్యులు ఎ.వో ఎస్.కె.పి.వి.వి హైస్కూల్ కమిటీ డాక్టర్ వి.నారాయణ రావు, కె.బి.ఎన్ కాలేజీ సెక్రటరీ అండ్ కరస్పాడెంట్ డాక్టర్ టి.శ్రీనివాసు

విజయవాడలో గత పన్నెండేళ్లుగా ఎగ్జిబిషన్ నిర్వహించటం లేదు. దసరా ఉత్సవాల సందర్భంగా గొల్లపూడి లో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నాముఈ ఎగ్జిబిషన్ లో విద్యార్థుల కోసం ఎడ్యుకేషన్ పెవిలియన్ ఏర్పాటు చేస్తున్నాము. ఏ దేశంలో ఎలాంటి కోర్సులు అందిస్తున్నారనే సమాచారం విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఎడ్యుకేషన్ పెవిలియన్ ఏర్పాటుఎడ్యుకేషన్ పెవిలియన్ లో ఎడ్యుకేషన్ స్టాల్స్ వుంటాయి.ఈ ఎడ్యుకేషన్ పెవిలియన్ కి ముఖ్యఅతిథిగా రానున్న ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల యూకే డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్ ఎడ్యుకేషన్ పెవిలియన్ లో దేశ విదేశాలకు చెందిన ప్రముఖ యూనివర్శిటీలు పాల్గొంటాయిపేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉపయోగ పడే విధంగా ఈ ఎక్స్ పో వుంటుంది.విద్యార్థులు , తల్లిదండ్రులకు గొల్లపూడి ఎక్స్ పో లో నిర్వహించే ఎడ్యుకేషనల్ పెవిలియన్ మంచి సదావకాశం. ఈ ఎడ్యుకేషనల్ పెవిలియన్ కి హాజరైతే విద్యార్థులు వారి భవిష్యత్తుకి సంబంధించి మంచి నిర్ణయం తీసుకొనే వీలు ఉంటుంది. విజయవాడ ఉత్సవ్ కార్యక్రమానికి విజయవాడ, చుట్టుపక్కల ఉన్న ఇంజనీరింగ్ కాలేజ్ లకు ఆహ్వానం పలుకుతున్నాం

# హెల్త్ సెంటర్, అన్నా క్యాంటీన్ సేవలు సూపర్



హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ సెక్రటరీ శ్రీనీలత వెల్లడి

గుంటూరు, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 18 :

గుంటూరు పట్టణ నల్లచెరువులోని అర్బన్ హెల్త్ సెంటర్ ను గురువారం హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ సెక్రటరీ జె. శ్రీనీలత సందర్శించారు. హెల్త్ సెంటర్ నుండి స్థానిక ప్రజలకు అందించే సేవలు గురించి డ్యూటీ డాక్టర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా స్థానికంగా ఉన్నటువంటి అన్న క్యాంటీన్ ను కూడా సందర్శించారు. పేద ప్రజలకు అందించే ఐదు రూపాయలకు భోజనం ఏర్పాట్లను కూడా పరిశీలించారు. అనంతరం అన్న క్యాంటీన్లో ఐదు రూపాయలు ఇచ్చి ఒక ప్లేట్ భోజనం తీసుకొని తిని నాణ్యతను పరిశీలించారు. భోజన నాణ్యత పట్ల శ్రీనిలత సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనీలత తో పాటు మరి కొంతమంది మహిళలు పాల్గొన్నారు.

# నిఖిల్ కు కృతజ్ఞతలు తెలిపిన చెన్నారావు

పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 18 :



గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆశీస్సులతో ఇటీవల పిడుగురాళ్ల పట్టణానికి చెందిన పిల్లి చెన్నారావు పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. తనను పట్టణ పార్టీ అధ్యక్షులుగా ఎంపిక చేసినందుకు చెన్నారావు, టిడిపి యువ నాయకులు యరపతినేని నిఖిల్ ను కలిసి ధన్యవాదములు తెలిపారు. ఈ మేరకు గురువారం పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చెన్నారావు యరపతినేని నిఖిల్ ను మర్యాదపూర్వకంగా కలిసి దుశ్యాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల, మాచవరం మండలాలకు చెందిన నాయకులతోపాటు పిడుగురాళ్ల పట్టణం తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ వర్కర్లు ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు

పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 18 :



పిడుగురాళ్ల పట్టణ ఐసిడిఎస్ పరిధిలో 8 వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవం లో భాగంగా గురువారం పిడుగురాళ్ల మార్కెట్ యార్డులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఫుడ్ స్టాల్ ఏర్పాటుచేశారు. దీనిలో భాగంగానే పిడుగురాళ్ల పట్టణ పరిధిలో పనిచేసే అనేకమంది అంగన్వాడి టీచర్స్ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన వంటకాలు తయారుచేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడుగురాళ్ల యూనిట్ సిడిపిఓ పి. రాజేశ్వరి, తోపాటు సూపర్వైజర్లు వెంకటలక్ష్మి, కోటేశ్వరి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు రమాదేవి, అంగన్వాడీ వర్కర్లు, పలువురు గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# రండి రోడ్డెక్కుదాం క్యాడర్‌ను పిలుస్తున్న జగన్!

అమరావతి, ఉదయం న్యూస్




ఇప్పటి వరకూ క్యాడర్ లీడర్ అడపా దడపా బిగ్ బాస్ మాదిరిగా టాస్కులు ఇచ్చి ర్యాలీలు చేయించిన జగన్, ఇప్పుడు మరో టాస్క్ ఇచ్చేందుకు రెడీ అయ్యారు. ఇళ్ల స్థలాలను ప్రభుత్వం క్యాన్సిల్ చేస్తోందని ఆరోపిస్తూ, రండి రోడ్డెక్కుదాం అని అందర్నీ పిలుస్తున్నారు. అందర్నీ రోడ్డెక్కిస్తారు కానీ ఆయన మాత్రం బెంగళూరు ప్యాలెస్ లో కాళ్లు చాపి కూర్చుంటారు. అది వేరే విషయం అసెంబ్లీకి రాకుండా, ఓ చాట భారతం స్క్రిప్ట్ ను తన ట్విట్టర్‌లోల పోస్టు చేశారు.జగన్ రెడ్డి తాను వేల కోట్లు ఖర్చు పెట్టి పేదలకు ఇళ్లిస్తే వాటిని రద్దు చేస్తారా అని ఆవేశపడ్డారు. రిజిస్ట్రేషన్లు చేశామని..ఇళ్లు కట్టామని మౌలిక సదుపాయాలు కల్పించామని..తాము ఇళ్లు కాదు ఊళ్లు కట్టామన్నారు. మరి అన్ని అలా కట్టేసి ఉంటే ఇప్పుడు ఎలా రద్దు చేస్తారన్న చిన్న లాజిక్ ఆలోచించలేక పోయారు. అబద్దాల పునాదుల మీద..కళ్ల ముందు కనిపించే వాటిని కూడా, కట్టేసినట్లుగా చెప్పుకునే ఘోరమైన మైండ్ సెట్ తో ఉండే వైసీపీ నేతలకు. జగన్ రెడ్డి ప్రకటనలు కాస్త వింతగా ఉన్నా ఫాలో అవక మరో మార్గం లేదు.ఊరవతల శ్మశానాలు, కొండలు, గుట్టల్లో సెంట్ స్థలాలు ఇచ్చారు. ఆ స్థలాలు ఎందుకూ పనికి రావు. సెంట్ స్థలంలో అసలు ఇల్లు కట్టడం అసాధ్యం. అయినా అవే పది లక్షలు చేస్తాయని చెప్పుకుంటున్నారు. పాతిక లక్షల ఆస్తి పేదలకు ఇచ్చామని చెప్పుకుంటున్నారు. జగన్ రెడ్డి పేదల ఇళ్ల పేరుతో భారీ అవినీతికి పాల్పడ్డారు. తమ పార్టీ నేతలకు కాంట్రాక్టులు ఇచ్చి డబ్బులు దోచి పెట్టారు. వారు పనులు చేయలేదు. అలాగే స్థలాలను పార్టీ నేతల వద్దే కొని వేల కోట్లు వారికి ధారబోశారు. ఈ అవినీతిని పేదల పేరుతో కప్పి పుచ్చుకునేందుకు ఇప్పుడు కొత్త రాజకీయాలు ప్రారంభించారు.

# ఆరోగ్యకరమైన కుటుంబాల మహిళలకోసం బలమైన కుటుంబాల శిబిరాలు

ఉదయం న్యూస్ ప్రతినిధి



ఈరోజు స్వస్తి నారి సశక్తు పరివార్ అభియాన్ ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాల కోసం శిబిరాలు మహిళలకు రక్త పోటు, మధుమేహము, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, పోషణ అభియాన్, ఈట్ రైట్ (సరైన ఆహారం తీసుకోవాలి) కిషోర్ బాలికల ఆరోగ్య పరీక్షలు, క్షయ వ్యాధి స్క్రీనింగ్, మానసిక వైద్య సేవలు, ఆయుష్ సేవలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆత్మకూరు నందు అందించుట కొరకు సూపరె%శీ%టె%శీ%డెంట్ డాక్టర్ రాయుడు గారి ఆధ్వర్యం లో ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మారూఫ్ ఆసియా, ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ రమేష్, ఆత్మకూర్ పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్ జెట్టి, వరదరాజుల స్వామి ప్రాజెక్ట్ చైర్మన్ మల్లికార్జున రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ షాబుద్దీన్, మెరీబా మేనేజర్ జుల్ఫికర్, డెంటల్ డాక్టర్ సుభాషిని, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ కల్లూరి పెద్ద మస్తానయ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ధనలక్ష్మి, పబ్లిక్ హెల్త్ నర్స్ భ్రమరాంబ, జూనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్ అందరూ కలిసి ప్రోగ్రామ్ నందు సూపరెంటె%శీ%డెంట్ డాక్టర్ రాయుడు గారు గర్భాశయ క్యాన్సర్, తల్లి బిడ్డ సేవలు గురించి రాకుండా ఉండటం కోసం ఏ విధమైన పద్ధతులు పాటించాలి. క్యాన్సర్ రాకముందు ఏ విధమైన పరీక్షలు చేయించుకోవాలి వివరంగా తెలియజేశారు. ఆత్మకూరు పట్టణ చైర్ పర్సన్ డాక్టర్ మారూఫ్ ఆసియా కిషోర్ బాలికల ఆరోగ్య పరీక్షలు గురించి తెలియజేశారు. డెంటల్ డాక్టర్ సుభాషిని గారు నోటి క్యాన్సర్ గురించి తెలియజేశారు. సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ కల్లూరి పెద్ద మస్తానయ్య క్షయ వ్యాధి స్క్రీనింగ్ గురించి తెలియజేశారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ధనలక్ష్మి రొమ్ము క్యాన్సర్ గురించి తెలియజేశారు. పబ్లిక్ హెల్త్ నర్స్ భ్రమరాంబ పోషణ అభియాన్ గురించి తెలియజేశారు. ఆత్మూరు పట్టణ టిడిపి అధ్యక్షులు వేణు గారు ఆయుష్ సేవల గురించి తెలియజేశారు. సింగిల్ విండో చైర్మన్ షాబుద్దీన్ మానసిక వైద్య సేవలు చేయు డాక్టర్లు దేవునితో సమానం తెలియని తెలియజేశారు. మెరీబా సంస్థ మేనేజర్ జుల్ఫికర్ సుఖ వ్యాధుల మరియు ఐ సి టి సి పరీక్షల గురించి తెలియజేశారు. అదేవిధంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు కమిటీ సభ్యులతో కలిసి కమిటీసమావేశాన్ని నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో వార్డ్ హెల్త్ సెక్రటరీలు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు మరియు గర్భిణీ స్త్రీలు, మహిళలు కిశోర బాలికలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# 17 మెడికల్ కాలేజీ లను ప్రభుత్వమే నిర్వహించాలి. సిపిఐ. ఎం ఎల్. లిబరేషన్

పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయడం దుర్మార్గం శ

కార్పొరేట్ కు ఊడిగం చేస్తున్న కూటమి ప్రభుత్వం. జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్.చంద్రశేఖర్

బద్వేలు ఉదయం ప్రతినిధి




రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వంలో నిర్మించిన, నిర్మాణంలో ఉన్న 17 వైద్య కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు కేటాయించకుండా ప్రభుత్వమే ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనసాగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు గురువారం స్థానిక భగత్ సింగ్ నగర్ ఆ పార్టీ కార్యాలయం నందు విద్యార్థి యువజన కార్మిక సంఘాల సమావేశం నిర్వహించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలు ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం పి పిపి లో ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడానికి చంద్రబాబు సర్కారు రంగం సిద్ధం చేసిందని గత ప్రభుత్వం హయాంలో 8480 కోట్లతో 17 కొత్త వైద్య కళాశాలలకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందేనని వీటిలో పది కళాశాలలను రెండు దశల్లో పి పిపి లో ప్రైవేటుకు అప్పజెప్పాలని బాబు సర్కారు నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమన్నారు ఈ నేపథ్యంలో తొలిదశలో పులివెందుల మార్కాపురం మదనపల్లె ఆదోని కళాశాలలకు వైద్య సేవలు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఏపీఎంఎస్ ఐడీసీ టెండర్లు పిలవడం విరమించుకోవాలని వారు అన్నారు అదేవిధంగా పులివెందుల వైద్య కళాశాలను 47.58 ఎకరాల్లో 586 కోట్లతో గత ప్రభుత్వం ఏర్పాటు చేయబడింది వైద్య కళాశాల బోధనాస్పత్రి నిర్మాణం కూడా గత ప్రభుత్వంలోనే పూర్తయింది సార్వత్రిక ఎన్నికలకు ముందే సీఎం హోదాలో కళాశాల బోధన ఆసుపత్రిని కూడా గత ప్రభుత్వం ప్రారంభించింది 50 ఎంబిబిఎస్ సీట్లతో గత విద్యా సంవత్సరంలోనే పులివెందుల కళాశాలల అక్కడమిక్ కార్యకలాపాలు ప్రారంభానికి ఎన్ ఎం సి అనుమతులు కూడా ఇచ్చింది అయితే కళాశాల మేం నిర్వహించలేమని కూటమి ప్రభుత్వం అనడం సిగ్గుచేటు అని అయితే ప్రైవేటు వ్యక్తులకు ఊడిగం చేయడం కోసమే కుట్రపూరితంగా మేము నిర్వహించలేమని లేఖ రాయడం రద్దు చేయడానికి అనుమతులు చేయడం సరికాదని అయితే మెడికల్ కళాశాలలో గత ప్రభుత్వం మొదలుపెట్టిన వాటిని పూర్తిచేసి విద్యార్థులకు వైద్య విద్యను అందించాల్సింది పోనిచ్చి మేము నిర్వహించలేము అని చెప్పడం ప్రభుత్వానికి సిగ్గుచేటని వారన్నారు ఏదైతే రాష్ట్రంలో ఉన్న మెడికల్ కళాశాలలు ప్రైవేట్ పరం చేయడం విరమించుకోకపోతే సిపిఐ ఎంఎల్ లేబరేషన్, అనుబంధ సంస్థలైనటువంటి విద్యార్థి యుజన

కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన తోపాటు ఉద్యమాల్ని కొనసాగించాల్సి వస్తుందని వారన్నారు కూటమి ప్రభుత్వానికి పేద విద్యార్థుల పైన ఆలోచన ఉంటే వైద్య విద్యను దూరం చేయరని అలా కాకుండా ప్రైవేట్ పరం చేస్తే కూటమి ప్రభుత్వానికి ప్రభుత్వానికి పతనం తప్పదని వారన్నారు అదేవిధంగా చంద్రబాబు సర్కారు పిలిచే టెండర్లలో పాల్గొంటే పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే ద్రోహులుగా మిగిలిపోతారని వారు హెచ్చరిక చేశారు ఈ సమావేశంలో అఖిలభారత విద్యార్థి అసోసియేషన్ జిల్లా నాయకులు బి అనిల్ ఏరియానాయకులు శంకర్. చరణ్. బన్నీ. యువజన సంగం నాయకులు శివరాం. రవి. లు కార్మికసంగం. నాయకులు నారాయణ చంద్ర పాల్. విజయరావు. తదితరులు పాల్గొన్నారు

# ఉల్లి పంటను పరిశీలించిన అధికారులు

నాణ్యమైన గ్రేడింగ్ తో ఉల్లికు మంచి ధర.

రైతులకు భరోసా కల్పించిన అధికారులు.

తుగ్గలి:ఉదయం న్యూస్:



రైతులు పండించిన ఉల్లి పంటను నాణ్యమైన గ్రేడింగ్ చేయడం ద్వారా మార్కెట్ నందు మంచి ధర పలుకుతుందని తహసిల్దార్ రవి,మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు,హార్టికల్చర్ ఆఫీసర్ రఘువరన్ రైతులకు తెలియజేశారు. గురువారం రోజున మండల కేంద్రమైన తుగ్గలి నందు వారు రైతులు సాగుచేసిన ఉల్లి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఉల్లి పంట వేసిన రైతులు దిగులు చెందాల్సిన అవసరం లేదని,నెల రోజుల సమయం అనంతరం ఉల్లి పంట చేతికి వస్తుందని ఆయన తెలియజేశారు.ఉల్లి పంట చేతికి వచ్చిన తర్వాత రైతులు నాణ్యమైన గ్రేడింగ్ చేయడం ద్వారా మార్కెట్ నందు ఉల్లి అధిక ధరకు పలుకుతుందని వారు తెలియజేశారు. అనంతరం వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ కు ఉల్లిని తీసుకుని వెళ్లేటప్పుడు అధికారుల సలహాలను పాటించాలని వారు తెలియజేశారు. అనంతరం ఉద్యాన శాఖ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు సాగు చేస్తున్న ఉల్లి నాణ్యత చాలా బాగుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తుగ్గలి విఆర్ఓ నవీద్ పటేల్,ఏఈఓ లక్ష్మీనారాయణ,విఏఏ సూర్య ఎంపీఈఓ స్రవంతి,హార్టికల్చర్ ఏఈఓ సునీల్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో యూరియా బస్తాలు

## మార్కెటింగ్ సేల్స్ ఆఫీసర్ యూసుబ్ వెల్లడి

పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 18 :



ఎన్టీఆర్ సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్, పిడుగురాళ్ల డిస్టిక్ సొసైటీ మార్కెటింగ్ సేల్స్ ఆఫీసర్ యూసుబ్ గురువారం విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా యూసుబ్ మాట్లాడుతూ, ఇప్పటివరకు పిడుగురాళ్ల కు యూరియా 530 కట్టలు వచ్చాయని తెలిపారు. ఇప్పటివరకు వందమందికి పంచటం జరిగిందని, ఇంకా క్యూ లైన్ లో వంద మంది రైతులు ఉన్నారని వారికి కూడా యూరియా ఇవ్వటం పూర్తి అవుతుందన్నారు. యూరియా కట్టలు తీసుకునే రైతులు దగ్గర నుండి ప్రూఫ్ గా ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకాల జిరాక్స్ లు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటివరకు పిడుగురాళ్ల మార్కెటింగ్ సొసైటీలో యూరియా బాగానే అందుబాటులో ఉందని ఇంకా రెండు మూడు రోజులలో యూరియా వస్తుందని తెలిపారు. పిడుగురాళ్ల కు ఇప్పటివరకు 280 టన్నులు యూరియా వచ్చిందని, ఇంకా రెండు మూడు రోజుల్లో మరో రెండు లోడులు వస్తాయని యూసుబ్ తెలిపారు.

# ప్రజా దర్బార్ నిర్వహించిన కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

బద్వేలు ఉదయం ప్రతినిధి



కడప నగరంలోని అలం ఖాన్ పల్లెలో గురువారం ఉన్న ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించిన కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ భాషా , కడప నగర మేయర్ కె.సురేష్ బాబు , జెడ్పీ చైర్మన్ రామ్ గోవింద్ రెడ్డి పాల్గొన్నారు.ప్రజల శ్రేయస్సే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం. ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణ పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటాం అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, స్థానిక పార్టీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి 15000 రూపాయలు ఆర్థిక సహాయం... బీసీ ఇందిరమ్మ.

అవుకు సెప్టెంబర్ 18 (ఉదయం న్యూస్):

అవుకు మండలంలోని చనుగొండ్ల గ్రామానికి చెందిన రిజ్వాన అనే విద్యార్థిని పలు క్రీడా పోటీలలో ప్రతిభ కనబరచడంతో గురువారం నాడు బనగానపల్లి పట్టణంలోని టిడిపి కార్యాలయంలో విద్యార్థినికి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ 15 వేల రూపాయలను విద్యార్థినికి అందజేశారు. రానున్న రోజులలో విద్యార్థిని రిజ్వాన మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని బిసి ఇందిరమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో అవుకు మండల టిడిపి అధ్యక్షుడు ఎదమకంటి ఉగ్రసేనారెడ్డి, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన

ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి

నేడు ఆత్మకూరు పట్టణంలో జరిగిన తెలుగుదేశం పార్టీ 78వ బూత్ కన్వీనర్ మహబూబ్ బాషా నిఖా వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన గౌరవ శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి గారి సతీమణి శ్రీమతి బుడ్డా శైలజమ్మ గారు. పాల్గొన్న బిజెపి ఇన్చార్జి మోమిన్ షబానా, సీనియర్ నాయకులు శివరామి రెడ్డి, గోవింద రెడ్డి, శివ ప్రసాద్ రెడ్డి పట్టణ మరియు మండల అధ్యక్షులు వేణు గోపాల్, రవీంద్ర బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం బాషా, గిరిరాజు, వెంకటేశ్వర్లు,రామ్మూర్తి, గౌస్ తదితరులు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు ఎస్ టి యు ఆధ్వర్యంలో ఘన సన్మానం

**దాచేపల్లి, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 18 :**



మండల కేంద్రమైన దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని సిపిఐ కళ్యాణ మండపం నందు (ఎస్ టి యు) ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన మంద రాజశేఖర్, మరియు పావులూరి వాణిశ్రీ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో నగర పంచాయతీ ఇండిపెండెంట్ కౌన్సిలర్ షేక్ షరీఫ్, రాష్ట్ర జిల్లా ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు: హైకోర్టు వారెంట్!

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఉదయం న్యూస్**




మిడ్ మానేరులో తన ఇంటిని కోల్పోగా అధికారులు నష్టపరిహారం చెల్లించలేదని కోర్టును ఆశ్రయించిన చీర్లవంచకు చెందిన నిర్వాసితుడు వేల్పుల ఎల్లయ్య.ఎల్లయ్యకు పరిహారం చెల్లించాలని గత జూన్‌లో తీర్పు వెల్లడించిన హైకోర్టు.పరిహారం చెల్లించక పోవడమే కాకుండా,కోర్టుకు హాజరవ్వని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా. హాజరు కావాల్సి ఉండగా, గైర్హాజరు అవ్వడమే కాకుండా ఎలాంటి రిప్లై ఇవ్వక పోవడంతో కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు జడ్జి వారెంట్ ఇష్యూ చేసినట్లు తెలిపిన పిటిషనర్ తరపు న్యాయవాది.

# ఓటుకు నోటు కేసు ఏ4 ముద్దాయి

## జెరూసలెం మత్తయ్య సంచలన వ్యాఖ్యలు.!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



సుప్రీంకోర్టులో న్యాయమూర్తి అన్నీ చెప్పేస్తానన్ను అప్పటి ఎమ్మెల్సీ స్టీఫెన్ సన్ వద్దకు పంపింది ఎవరో చెబుతా. నా దగ్గరున్న అన్ని ఆధారాలు వెల్లడిస్తా.
నేను దోషిని కాదు,బాధితుడిని ఈ కేసులో ఇరుకున్న వాళ్లంతా బాగుపడ్డారు. పదవులొచ్చాయి: అంతా హ్యాపీగా ఉన్నారు కానీ నేనే ఇంకా సమస్యలు, కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నా.ఇద్దరు ముఖ్యమంత్రులు అపాయింట్మెంట్ ఇవ్వట్లేదు,ఏదేమైనా నేను పోరాటం చేస్తా నా పోరాటంలో ఎంత పెద్ద స్థాయి వ్యక్తులకు ఐయినా భయపడేది లేదు జెరూసలెం మత్తయ్య అన్నారు.

## ఎమ్మెల్యేలకు ఏమన్నా కొమ్ములు ఉన్నాయా.!!


**అమరావతి, ఉదయం న్యూస్**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎమ్మెల్యేల పనితీరు:ఎమ్మెల్యేల పనితీరు పై ఘాటు వ్యాఖ్యలు, పేరుకే ఎమ్మెల్యేలు ఎప్పుడూ ఇతర రాష్ట్రాల్లోహైదరాబాద్ వీడని ఆంధ్రప్రదేశ్ వీకెండ్ ఎమ్మెల్యేలు.వీకెండ్ లో నియోజకవర్గాల్లో ప్రత్యక్షం.ఫోటోలకు, వీడియోలకు పోజులు ఇస్తూ, క్షణం తీరిక లేదు అన్నట్లు వ్యవహరిస్తున్న ఎమ్మెల్యేలు.పీఏ, లతోనే నియోజకవర్గాల్లో పని చేస్తున్న పరిస్థితి.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుమారుగా పదుల సంఖ్యలో ఎమ్మెల్యేలు భార్యలకు కూడా తెలియకుండా, పీఏ, లతోనే మాత్రమేఅందుబాటులో ఉన్న పరిస్థితిలో ఏపీ ఎమ్మెల్యేల పనితీరు.ఎమ్మెల్యేల మీద సంచలన వ్యాఖ్యలు చేసిన స్పీకర్.ఉద్యోగులు డ్యూటీకి వెళ్లకుంటే పనిష్మెంట్ ఇవ్వమా?వినకపోతే జీతం కట్ చేస్తంగా, అప్పటికీ మారకపోతే ఉద్యోగం నుంచి తీసేస్తాం కదా? అలాగే ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకుంటే ఎందుకు జీతాలు ఇవ్వాలి?ఎమ్మెల్యేలకు ఏమన్నాకొమ్ములు ఉన్నాయా? స్పీకర్ అన్నారు.

## పేకాట స్థావరం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి?

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**




20,153 వేల రూపాయలు7 మొబైల్ ఫోన్లు, 4 మోటర్ సైకిల్లు స్వాధీనం చేసుకున్నారు.సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీదేవి పల్లి గ్రామ శివారు పాతూరి విజేందర్ వ్యవసాయ పొలం షెడ్డులో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై 17-09-2025 సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, సిద్దిపేట రూరల్ పోలీసులు వెళ్లి రైడ్ చేసి ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న వారి వద్ద నుండి 20,153 రూపాయలు, 7 మొబైల్ ఫోన్లు, 4 మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నారు.
సిద్దిపేట రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. పేకాట ఆడిన వారి వివరాలు:
మ్యాకల ఎల్లారెడ్డి లక్ష్మీదేవి పల్లి,దండు అశోక్ లక్ష్మీదేవి పల్లి,శ్యాగ శ్రీకాంత్ బంజేరుపల్లి,సుతారి వెంకట్ బంజేరుపల్లి.తుపాకుల అంజాగౌడ్ బదనకల్,కస్తూరి కార్తీక్ రెడ్డి బదనకల్, రాయం రాజు బదనకల్, పాతూరి విజేందర్ రెడ్డి లక్ష్మీదేవి పల్లి, వ్యవసాయ షెడ్డు యజమాని,ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ. గ్రామాలలో పట్టణాలలో ఫామ్ హౌస్ లలో ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# దాతల సహకారంతో పట్టాభిరామ ఆలయ నిర్మాణం... ఆలయ కమిటీ చైర్మన్ బాలిరెడ్డి...

**కొలిమిగుండ్ల సెప్టెంబర్ 18 (ఉదయం న్యూస్):**



కొలిమిగుండ్ల మండలంలోని తిమ్మనాయుని పేట గ్రామంలో గురువారం నాడు ఇటిక్యాల బాలిరెడ్డి ఆలయ కమిటీ సభ్యులు కలిసి ఇంటింటికి తిరిగి పట్టాభి రామాలయ అభివృద్ధికి సహకరించాలని ఆయన ప్రజలను కోరారు. కొలిమిగుండ్ల మండలం కోరుమానుపల్లె గ్రామ సమీపంలో ఉన్న గుండం ఆంజనేయస్వామి సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న పట్టాభి రామ ఆలయ నిర్మాణం దాతల సంపూర్ణ సహకారంతో పూర్తి చేస్తామని ఆలయ కమిటీ చైర్మన్ ఇటిక్యాల బాలిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఇటిక్యాల బాలిరెడ్డి, దాసరి గోపాల్, రాంభూపాల్, రామకృష్ణారెడ్డి, కొండయ్య గౌడ్, కృష్ణయ్య గౌడ్, సంధ్యప్ప గౌడ్, గిరి, బాబు, బాల హుసేని, శంకరయ్య గౌడ్,ఇంకా తదితర ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# కరివేన గ్రామంలో మహిళలపై దౌర్జన్యం చేసిన రంగనాయకులపై చర్యలు తీసుకోండి

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



కరివేన గ్రామానికి చెందిన మహిళా రైతులు బర్నాల కృష్ణమ్మ గీతమ్మ పోలీసులకు ఫిర్యాదునంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని కరివేన అగ్రహారం భూములపై తరతరాలుగా ఆస్తులు మాకే ఉన్నాయని ఆ గ్రామానికి చెందిన రైతులు బివి మురళీకృష్ణ శర్మ బివి చక్రవర్తులు గురువారం పట్టణములోని ప్రభుత్వ అతిథి గృహములో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రంగనాయకులు అనే వ్యక్తి దౌర్జన్యంగా మా భూములను ఆక్రమణ చేసు కొనేందుకు గ్రామానికి చెందిన మహిళ రైతులు బర్నాల కృష్ణమ్మ గీతమ్మ మాధవరం వినోద్ కుమార్ సిహెచ్ మధు కురుపాటి నారాయణ రాజులపై అక్రమ కేసులు బనాయించే విధంగా ప్రవర్తిస్తున్న తీరుపై ఆ గ్రామానికి చెందిన మహిళ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు ఈనెల 16వ తేదీన రంగనాయకులు అనే వ్యక్తి బాధితులపై మహిళలను దు రసుగా ప్రవర్తించి దౌర్జన్యంగా సర్వే నంబర్ 226 /2 లో పై మాసి నెంబర్ 10 లో 93 సెంట్లు స్థలాన్ని రంగనాయకులు అనే వ్యక్తి దౌర్జన్యంగా అక్కడ ఉన్న పోలీసు తొలగించి కంచ వేయడంతో బాధిత మహిళ రైతులు అక్కడికి వెళ్లి ఎలా కంచె వేస్తావని మహిళలు గ్రామస్తులు అడ్డుకునే ప్రయత్నం చేశారు ఆత్మకూరు పట్టణానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆకుల సలాంపై తప్పుడు ఆరోపణలు చేసి తనకు ఇష్టం వచ్చిన రీతిలో సోషల్ మీడియాలో వైరల్ చేస్తూ పోలీస్ శాఖను బెదిరింపులకు గురిచేస్తూ తన స్థలానికి సంబంధించిన సర్వే నంబర్లు వేరువేరుగా ఉన్నప్పటికీ రంగనాయకులు దౌర్జన్యంగా ఆకుల సలాంపై తప్పుడు ఆరోపణలు చేయడం కాదని బాధితులు బర్నాల కృష్ణమ్మ గీతమ్మ మాధవరం వినోద్ మధు కురుపాటి నారాయణ రాజు లు మీడియా ముందు తమ బాధను వ్యక్తం చేశారు దౌర్జన్యం చేస్తున్న రంగనాయకులపై పోలీసులు కేసు నమోదు చేసి మాకు న్యాయం చేయగలరని మీడియా సమక్షంలో తెలియజేశారు

# 14 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలలోపు వయసు గల కిషోర బాలికల సంఘాలను ఏర్పాటు చెయ్యాలని

**కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించినారు.**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



గురువారం సమీకృత కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, పాఠశాల ఇంటర్మీడియట్, లేబర్, ఇండస్ట్రీస్, మెడికల్ మరియు హెల్త్, శిశు సంక్షేమ శాఖ మరియు సంబందిత ఇతర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.
రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు. జిల్లాలో కిషోర బాలికల సంఘాల ఏర్పాటు ప్రక్రియ గురించి దిశా నిర్దేషం చేశారు. కిషోర బాలికల సంఘాల ఏర్పాటుతో ఎన్నో సామాజిక రుగ్మతలను రూపు మాపవచ్చని పేర్కొన్నారు. 14 నుంచి 18 సంవత్సరాల మధ్య వయసు జీవితంలో అత్యంత కీలక దశ అని, ఈ దశలో సరైన మార్గదర్శకం ఇస్తే కౌమార బాలికలు సమాజానికి దారి దీపము అవుతారని అన్నారు. బాల్యవివాహాలు, చదువు మానేయడం, రక్తహీనత, పోషకఆహార లోపం, వేధింపులు వంటి ఎన్నో సవాళ్లు కౌమార దశలో బాలికలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రతి బాలికకు అవకాశాలు కల్పించడమే నిజమైన సాధికారత అని స్పష్టం చేశారు. డిఆర్‌డిఓ, డిడబ్లుఓ లు ఈ సంఘాల ఏర్పాటులో భాగస్వాములు కావాలని, ఇలాంటి సంఘాల ద్వారా బాలికల సమస్యలను గుర్తించి అవగాహన కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉంటుందని తెలిపారు. కిశోర బాలికల భద్రత, పోషకాహారం, ఆరోగ్యం, నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనలో ఈ సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పట్టణ, గ్రామీణ, అటవీ ప్రాంతాల బాలికల సమస్యలు వేర్వేరుగా ఉంటాయని, వాటి స్వభావానుసారం నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమాజంలో వ్యాపిస్తున్న అనేక రుగ్మతలకు రూపుమాపగలిగే శక్తి కిశోర బాలికలలో ఉందని, వీరిచే సంఘాలు ఏర్పాటు చేసి వీటిని బలోపేతం చేస్తే బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలకు సమగ్ర పరిష్కారం లభిస్తుందని అన్నారు. గ్రామాల వారీగా ఎస్ ఇ ఆర్ పి, ఏపిఎం లు,సిసి లు,మరియు వివో ఏ లు, ఈ సంఘాలను ఏర్పాటు చేయాలని అదే విధంగా జిల్లా అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.
ఈ సమావేశం లో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, అదనపు డిఆర్డిఓ సుదీర్, డీఎంహెచ్వో, జిఎం ఇండస్ట్రీస్ గణేష్ రామ్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవీందర్ రెడ్డి, లేబర్ ఆఫీసర్ శ్రీనివాస్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు టి.రేణుక, వాసుదేవ్, విద్యాసాగర్, డాకయ్య, రాకేశ్ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలం

**టమాటా,ఉల్లి రైతులను పట్టించుకోని ప్రభుత్వం.**

**హంద్రీనీవా ప్రాజెక్టుకు నిధులు ఎవరు హయాంలో ఎక్కువ విడుదల చేశారో తేల్చండి.**

**మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జిట్టా లక్ష్మీదేవి.వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్.**

**తుగ్గలి: ఉదయం న్యూస్:**



ఉల్లి,టమోటా రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమయ్యిందని,పత్తికొండ నియోజకవర్గంలో టమోటా,ఉల్లి పంటల కు ఎంత గిట్టుబాటు ధర కల్పించారో మార్కెట్ యార్డ్ చైర్మన్ తెలియజేయాలని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జిట్టా లక్ష్మీదేవి,వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ యాదవ్ అన్నారు.గురువారం జి.ఎర్రగుడి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి రైతుల పక్షాన నిలబడితే టిడిపి నాయకులు జీర్ణించుకోలేక ఆమెపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు.టమోటా పంటకు గిట్టుబాటు ధర లేక పత్తికొండ మార్కెట్ నందు టమాటాలను రైతులు నేలపై చల్లిన విషయం తెలియదా అని ప్రశ్నించారు.టిడిపి హయాంలో ఆత్మహత్య చేసుకున్న రైతులకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నష్టపరహారం చెల్లించారన్నారు.ప్రస్తుతం గిట్టుబాటు ధర లేక ఎంతోమంది రైతులు ఆత్మహత్య చేసుకోవడం జరుగుతుందన్నారు.రైతుల అభివృద్ధి కోసం పత్తికొండలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసేందుకు అప్పటి ఎమ్మెల్యే శ్రీదేవి భూమి పూజ చేయడం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హంద్రీనీవా కోసం మూడుసార్లు భూమి పూజ చేసి ఒక మీటర్ కాలువ కూడా త్రవ్వలేదన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత హంద్రీనీవా ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు.శ్రీదేవి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు హంద్రీనీవా ప్రాజెక్టు నుండి చెరువులకు పైప్లైన్ ద్వారా నీళ్లు పంపింగ్ చేసే నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు.తెలుగుదేశం పార్టీ నాయకులకు చేతనైతే ఏ ప్రభుత్వంలో ఎన్ని కోట్లు నిధులు హంద్రీనీవా ప్రాజెక్టుకు విడుదలయ్యాయో సంబంధిత అధికారుల చేత వివరాలు తెలియజేయాలని తెలిపారు.రైతుల అభివృద్ధి కోసం మొట్టమొదటిసారిగా రైతు భరోసా పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు.అలాగే రైతులకు ఉచితంగా పంటల బీమా సౌకర్యాన్ని కూడా ఏర్పాటుచేసిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. గతంలో రైతులు విత్తనాల కోసం మందులు కోసం పట్టణాలకు వెళ్లి అనేక ఇబ్బందులు గురయ్యారని,అయితే నేడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పుణ్యమా అంటూ గ్రామ స్థాయిలోనే రైతు భరోసా కేంద్రాలలో ఎరువులు విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల అభివృద్ధి కోసం ఏ పథకం పెట్టారో తెలుగుదేశం నాయకులు తెలియజేయాలని వారు డిమాండ్ చేశారు.ముఖ్యంగా ఎన్నికల సమయంలో కూటమి నాయకులు కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా ప్రతి రైతుకు 20,000 ఇస్తామని చెప్పి, ఎన్నికల ముగిసిన తర్వాత ఒక సంవత్సరం ఇవ్వకుండా,ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వంతో కలిపి 20 వేలు ఇస్తానని తెలపడం రైతులను మోసం చేసినట్టు కదా అని వారు అన్నారు.అలాగే దాదాపు 20 శాతం మంది రైతులకు చుక్కల భూములంటూ,ప్రభుత్వ భూములు అంటూ,రైతులకు అన్నదాత సుఖీభవ నిధులను ఎగరగొట్టలేదా అని వారన్నారు.ఇకనైనా టిడిపి నాయకులు ఆరోపణలు చేయడం మానుకొని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని వారు తెలియజేశారు.

# సైగల భాష అందరూ నేర్చుకోవాలి

**ప్రపంచమంతా ఒకే సైన్ లాంగ్వేజ్ ఉండాలి:**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




సైగల భాష అందరూ నేర్చుకోవాలని ప్రపంచమంతా యూనివర్సల్ గా ఒకే సైన్ లాంగ్వేజ్ ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.
అంతర్జాతీయ సైన్ లాంగ్వేజి వారోత్సవాలు ఈనెల 22 నుండి 28 వరకు నిర్వహించనున్నారు. విద్యానగర్లోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో ముందస్తు అంతర్జాతీయ సైన్ లాంగ్వేజి దినోత్సవం గురువారం జరిగింది.
ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ భాషలు లేని కాలంలో సైగల ద్వారానే కమ్యూనికేషన్ ఉండేదని తెలిపారు. అందువల్ల సైన్ లాంగ్వేజిని చిన్నచూపు చూడొద్దని అన్నారు. ప్రపంచమంతా ఒకే సైన్ లాంగ్వేజి ఉండడం ద్వారా అంతర్జాతీయంగా దివ్యాంగులకు ఎంతో మేలు జరుగుతుందని సూచించారు. దివ్యాంగుల భావాలను అర్థం చేసుకొని వారితో మెరుగైన కమ్యూనికేషన్ ఉండాలనే ఉద్దేశంతో జిల్లాలో అక్షయ్ ఆకృతి ఫౌండేషన్ ద్వారా అధికారులకు, ఉత్సాహం ఉన్నవారికి సైన్ లాంగ్వేజి నేర్పిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ భాష నేర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తమ సర్వీసులో ఒకసారైనా అంధుల, బధిరుల పాఠశాలల్లో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ బధిరుల పాఠశాలలో విద్యార్థులకు ఇదివరకే టైలరింగ్, రైటింగ్ వంటి స్కిల్స్ లో శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, డ్రాయింగ్, మొబైల్ రిపేరింగ్ వంటి రంగాల్లో కూడా వీరికి శిక్షణ ఇవ్వనున్నామని పేర్కొన్నారు.
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే. వెంకటేష్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి అనేక చట్టాలు ఉన్నాయని తెలిపారు. చట్టం ప్రకారం దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి వంటివి అందజేయాలని తెలిపారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కచ్చితంగా అమలుపరచాలని అన్నారు. దివ్యాంగుల చట్టాలను వారికి వివరించేందుకు ఉపాధ్యాయులు, అధికారులు ఈ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కరీంనగర్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఇండియన్ సైన్ లాంగ్వేజ్ నేర్చుకోవడంతోపాటు అధికారులకు నేర్పించడం మంచి విషయమని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎన్.ఐ.ఈ.పి.ఐ.డి బాధ్యులు డాక్టర్ హిమాన్షు, ప్రియాంక, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జి సి డి ఓ కృపారాణి, తహసిల్దార్ నరేందర్, బధిరుల పాఠశాల ప్రిన్సిపాల్ కమల పాల్గొన్నారు.

# కులవృత్తుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**రాయచోటి, సెప్టెంబర్ 18: (ఉదయం ప్రతినిధి)**



రకరకాల వృత్తులకు ఆద్యుడైన దైవిక వాస్తుశిల్పి విశ్వకర్మను ఆదర్శంగా తీసుకుని చేతి, కుల వృత్తుల వారు తమలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని డిఆర్ఓ మధుసూదన్ రావు తెలిపారు. గురువారం రాయచోటి కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దైవిక వాస్తుశిల్పి విశ్వకర్మ జయంతిని నిర్వహించారు. ఈ వేడుకలకు డిఆర్ఓ మధుసూదన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ. విశ్వకర్మ ప్రోగ్రాంను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము స్టేట్ ప్రోగ్రామ్ గా ప్రతి ఒక్క జిల్లాలో ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. హిందూ పురాణాల ప్రకారం విశ్వకర్మ స్వయంభుగా, ప్రపంచ సృష్టికర్తగా పరిగణించబడ్డాడని చెప్పారు. కృష్ణుడు పరిపాలించిన పవిత్రమైన ద్వారక నగరాన్ని, పాండవుల కోసం ఇంద్రప్రస్థ రాజభవనాన్ని నిర్మించడంతోపాటు దేవతలకు అనేక అద్భుతమైన ఆయుధాలను తయారుచేశాడని ప్రతీతి. విశ్వకర్మను దివ్య వడ్రంగి అని కూడా భావిస్తుంటారన్నారు. కర్మాగారాలు, పారిశ్రామిక ప్రాంతాలలో ఇంజనీరింగ్, ఆర్కిటెక్చరల్ వాళ్ళు మాత్రమే కాకుండా వడ్రంగులు, చేతివృత్తుల వారు, హస్తకళాకారులు, మెకానిక్స్, స్మిత్‌లు, వెల్డర్లు, పారిశ్రామిక కార్మికులు, ఫ్యాక్టరీ కార్మికులు మొదలైన వారు ఆయనను భగవంతుడిగా భావిస్తుంటారని, కార్మికులు విశ్వకర్మను కొలిచి తమ పరికరాలను, పనిముట్లను పూజిస్తారని, అలాగే రైతులు తమ నాగళ్ళు, ఇతర వ్యవసాయ పనిముట్లను పూజిస్తారని డిఆర్ఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి సురేష్ , కలెక్టరేట్ ఏవో నాగభూషణం, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ లు, సిబ్బంది వివిధ చేతి కుల వృత్తుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణంలో మేదరి వెదురు వృత్తిదారుల సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ అభ్యర్థన మేరకు వెదురు మొక్కలు నాటిన అన్నమయ్య జిల్లా రెవెన్యూ అధికారి మరియు జిల్లా అదనపు మేజిస్ట్రేట్ మధుసూదన్ రావు పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన అభివృద్ధి మరియు సాంస్కృతిక వారసత్వంలో వెదురు పోషించే కీలక పాత్ర గురించి ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 18 న ప్రపంచ వెదురు దినోత్సవాన్ని జరుపుకుంటారు .ప్రపంచ వెదురు దినోత్సవం అనేది వెదురు విలువను ప్రోత్సహించడానికి మరియు దాని ప్రయోజనాలను అర్థం చేసుకోవడానికి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 18 న జరుపుకునే అంతర్జాతీయ ఆచారం . 2009లో ప్రపంచ వెదురు సంస్థ ప్రారంభించిన ఈ రోజు, వెదురు స్థిరమైన అభివృద్ధికి ఎలా దోహదపడుతుంది, వాతావరణం మార్పులను ఎదుర్కోవడంలో సహాయపడుతుంది, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలకు మద్దతు ఎలా ఇస్తుంది మరియు సాంప్రదాయ జ్ఞానాన్ని ఎలా కాపాడుతుంది అనే విషయాలను హైలైట్ చేస్తుంది. వెదురు వేగవంతమైన పెరుగుదల మరియు బహుముఖ ప్రజ్ఞకు గుర్తింపు. వెదురు వాతావరణ మార్పు మరియు పర్యావరణ అనుకూల ఆవిష్కరణలకు కీలక పరిష్కారంగా అభివృద్ధి చెందుతోంది. రోజువారీ ఉత్పత్తుల నుండి ఆధునిక వాస్తుశిల్పం వరకు మరింత స్థిరమైన భవిష్యత్తును సృష్టించడంలో వెదురు యొక్క అపారమైన సామర్థ్యాన్ని అన్వేషించడానికి ఈ ప్రపంచ వెదురు దినోత్సవం ప్రతి ఒక్కరినీ ప్రోత్సహిస్తుంది. ఇందులో భాగంగా ఈ రోజు ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా మేదరి వెదురు వృత్తిదారుల సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మేదరి వెదురు వృత్తిదారులకు రాయితీపై వెదురు మంజూరు చేయాలని, జాతీయ వెదురు సంస్థ ద్వారా వెదురు వృత్తిదారులకు వెదురు యంత్ర పరికరాలు మరియు వెదురు డిపో యూనిట్లకు సబ్సిడీల మంజూరు మరియు పథకం ద్వారా రాయచోటి పట్టణంలో వెదురు క్లస్టర్ ఏర్పాటు చేయాలని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ ఆదర్శ రాజేంద్రన్ ఐఏఎస్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో వెదురు మొక్కలు నాటి వాటికి రక్షణగా వెదురుతో తయారుచేసిన ట్రీ గార్డ్ లను అమర్చడం జరిగినది. జిల్లాలోని మున్సిపల్ కమీషనర్, తహసీల్దార్, రహదారులు మరియు భవనాల శాఖ ప్రభుత్వ జూనియర్ కాలేజీ వంటి వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద వెదురు మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమం లో సంస్థ ప్రధాన కార్యదర్శి గజపనేని రెడ్డయ్య, డైరెక్టర్స్ గుజపనేని వెంకటసుబ్బయ్య, , ఆర్ల నాగరాజు, టంగుటూరి నాగార్జున ప్రోగ్రాం అధికారులు గుజపనేని వెంకట జయప్రసాద్, ఆర్ల నరసింహులు, ఆర్ల ఎల్లయ్య,గుజపనేని వెంకట చలపతి, కోలే గంగయ్య తదితరులు పాల్గొనడం జరిగినది. విశ్వకర్మ చిత్రపటానికి పూజలు చేస్తున్న డిఆర్ఓ ఇతర ఉన్నతాధికారులు

## శ్రీశైల మల్లన్న హుండీల లెక్కింపు

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**



గురువారం రోజు 18.09.2025 జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.3,46,96,431/- నగదు రాబడిగా లభించింది. కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 29 రోజులలో 20.08.2025 నుండి 17.09.2025 వరకు సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 131 గ్రాముల 300 మిల్లీగ్రాముల బంగారు, 5 కేజీల 50 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 2321 యుఎస్ఏ డాలర్లు, 57- మలేషియా రింగిట్స్, 20- కెనెడా డాలర్లు, 587 - కత్తార్ రియాల్స్, 845- యుఏఈ దిర్హమ్స్, 15- ఆస్ట్రేలియా డాలర్లు, 30 ఈరోస్, 165 - యు.కె. పౌండ్స్, 100 - జాంబియా క్వాచాలు, 2000 - కాంగో ఫ్రాంకులు 90 - నేపాల్ రూపాయలు, 20 - శ్రీలంక రూపాయలు మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ హుండీల లెక్కింపులో డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి ఆర్.రమణమ్మ, పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.



నేడు ఆత్మకూరు పట్టణంలో జరిగిన తెలుగుదేశం పార్టీ 78వ బూత్ కన్వీనర్ మహబూబ్ బాషా నిఖా వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన గౌరవ శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి గారి సతీమణి శ్రీమతి బుడ్డా శైలజమ్మ గారు. పాల్గొన్న బిజెపి ఇన్చార్జి మోమిన్ షబానా, సీనియర్ నాయకులు శివరామి రెడ్డి, గోవింద రెడ్డి, శివ ప్రసాద్ రెడ్డి పట్టణ మరియు మండల అధ్యక్షులు వేణు గోపాల్, రవీంద్ర బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం బాషా, గిరిరాజు, వెంకటేశ్వర్లు,రామ్మూర్తి, గౌస్ తదితరులు.

## పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

**ఉదయం న్యూస్ వనపర్తి.**



పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం పై అవాస్తవాలు మాట్లాడడం మానుకోవాలనీ అవసరమైతే.
బహిరంగ చర్చకు రావాలని ఎమ్మెల్యే సవాల్ చేసిన ఎమ్మెల్యే.కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి ప్రభుత్వమని, అలాంటి ప్రజా ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ప్రజల బాలు పలికే కేటీఆర్ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ విషయంలో బహిరంగ చర్చకు రావాలని వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి సవాలు విసిరారు. గురువారం క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, %జవీ=ఖీ% లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారునేటికీ 12విడతలలో దాదాపు. రూ.60,62,79,058 విలువ గల సి.ఎం.ఆర్.ఎఫ్, కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, తో పాటు ఎల్. ఓ.సి లను 10,073 మంది లబ్ధిదారులకు అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ స్వలాభం కోసం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వం లో కేవలం పేపర్ల పై పనులు చూపించేరే తప్ప నిధులు ఎక్కడ మంజూరు చేయాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదప్రజల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తుందన్నారుసీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కేవలం 22 నెలల పాలనలో వనపర్తి నియోజకవర్గానికి సుమారు 33860 మంది రైతులకు దాదాపు రూ.253 కోట్లు రుణ మాఫీ చేశామనీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యారంగఅభివృద్ధి కోసం రూ.50కోట్లు,రూ.60 కోట్ల నిధులతో సిసి రోడ్లు, డ్రైన్లు నిర్మించుకుంటున్నామని వివరించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టిన, స్థానిక ఎన్నికలలో మళ్ళీ ప్రజలముందుకు వస్తున్నా బీ ఆర్ ఎస్ ను నమ్మవద్దని, వారిని గెలిపిస్తే కాళ్లకు అడ్డుకర్రలు పెడతారని,ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టునిర్మాణం,వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి. విషయంలో బీ. ఆర్.ఎస్ పార్టీ గత తొమ్మిదిన్నర పాలన,22 నెలల కాంగ్రెస్ పాలన పై అవాస్తవాలు ప్రచారం చేయడం మానుకోవాలని. దమ్ముంటేబహిరంగ చర్చకు రావాలని ఎమ్మెల్యే సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పటిన గ్రూప్ వన్ నియామకాలపై నిరాధారమైన ఆరోపణలు చేసిన ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కేసు నమోదు చేసేలా జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేయాలనీ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగ జిల్లా అధ్యక్షులు శ్రీలత,,మాజీ జిల్లా అధ్యక్షులు %జూఎఎ% సభ్యులు శంకర్ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణం, వనపర్తి మండలం పెద్దమందడి, ఖిల్లా గణపురం, పెబ్బేరు, శ్రీరంగాపురం, రేవల్లి, గోపాల్ పేట, ఏదుల, మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కోటపాడు గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం...



**కొలిమిగుండ్ల సెప్టెంబర్ 18 (ఉదయం న్యూస్):**

కొలిమిగుండ్ల మండలంలోని కోటపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ సూచన మేరకు గ్రామంలో గురువారం నాడు గ్రామపంచాయతీ సెక్రటరీ అమరావతి స్వచ్ఛభారత్ కార్మికులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో వీధి వీధి తిరిగి ఎక్కడ అపరిశుభ్రత లేకుండా పరిశుభ్రంగా ఉండే విధంగా కార్మికుల చేత ఆమె స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం మరియు వారి సంక్షేమం కోసం పనిచేస్తాం

కురువ పకిరప్ప....కనకదిన్నె మధుసూదన్ గౌడ్

**పత్తికొండ నూర్( ఉదయం న్యూస్)**




జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ పత్తికొండ డివిజన్ అధ్యక్షులుగా కురువ పకిరప్ప పత్తికొండ తాలూకా అధ్యక్షులుగా కనకదిన్నె మధుసూదన్ గౌడ్ ను ఎన్నుకున్నారు. జాబ్ జిల్లా అధ్యక్షుడు సునీల్ రాష్ట్ర నాయకులు నాగేంద్ర గోవర్ధన ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పత్తికొండ డివిజన్ అధ్యక్షుడిగా కురువ పకీరప్పను తాలూకా అధ్యక్షులుగా కనకదిన్నె మధుసూదన్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పత్తికొండ డివిజన్ తాలూకా పరిధిలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం మరియు వారి సంక్షేమం కోసం పనిచేస్తామని అలాగే జాబ్ యూనియన్ డివిజన్ పరిధిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ డివిజన్ తాలూకా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ముక్కంటి సేవ లో దర్శకుడు దగ్గుపాటి ఆర్య

**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి సెప్టెంబర్ 18**



శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహు కేతు దోష నివారణ పూజలను స్టార్ హీరోయిన్ సమంత స్నేహితుడు, దర్శకుడు దగ్గుపాటి ఆర్య కుటుంబసభ్యులతో కలసి ఆలయం కు విచ్చేశారు. ముందుగా వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ అధికారులు స్వాగతం పలికారు. తరువాత స్వామి అమ్మవార్ల ఆలయాల్లో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం వేద పండితులచే ప్రత్యేక ఆశీర్వచనం స్వామి అమ్మవార్ల చిత్ర పటం తీర్థ ప్రసాదాలు ఆలయ అధికారులు అందజేశారు. ఆర్య తో పాటు శుభం మూవీ దర్శకుడు, రాకేష్, దీప్తి తదితరులు విచ్చేశారు

## ప్రభుత్వ కార్యాలయాల్లో ప్లాస్టిక్ వాడకంపై నిషేధం !

**గుంటూరు, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 18 :**




ప్లాస్టిక్ నిర్మూలనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నడుం బిగించింది. ఇందులో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో నిషేధించాలని నిర్ణయించింది. గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2 నుంచి ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధిస్తున్నట్లు మంత్రి నారాయణ ప్రకటించారు. డిసెంబర్ 31 నాటికి ఆంధ్రప్రదేశ్లో చెత్తను పూర్తిగా తొలగిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే అమరావతి సచివాలయంలో ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేస్తున్నారు.

## నంద్యాల జిల్లా ఫిజియోథెరపీ సంఘానికి జాతీయ స్థాయి ఉత్తమ శాఖ పురస్కారం

నంద్యాల జిల్లా ఫిజియోథెరపీ శాఖను అభినందించిన డాక్టర్ రవి కృష్ణలి

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**




ఢిల్లీలో ఇండియా కాన్స్టిట్యూషన్ క్లబ్ వేదికపై గత ఆదివారం జాతీయ ఫిజియోథెరపీ సంఘం ఆధ్వర్యంలో జరిగిన మూడవ జాతీయ సదస్సులో నంద్యాల జిల్లా ఫిజియోథెరపిస్ట్ ల సంఘానికి, ఫిజియోథెరపీ పై ప్రజా అవగాహన కార్యక్రమాలు,రక్తదానం వంటి సేవా కార్యక్రమాలు,ఉచిత శిబిరాలు నిర్వహించినందుకు, జాతీయస్థాయి ఉత్తమ జిల్లా శాఖ పురస్కారం అందించారని నంద్యాల జిల్లా ఫిజియోథెరపీ సంఘం కోశాధికారి జగదీశ్వర రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయస్థాయిలో ఆరు పురస్కారాలు అందించగా, దక్షిణ భారతదేశంలో ఈ పురస్కారానికి ఎంపికైన ఏకైక జిల్లా నంద్యాల జిల్లా ఫిజియోథెరపీ సంఘం కావడం విశేషం. ఈ పురస్కారాన్ని పార్లమెంట్ సభ్యులు బన్సూరి స్వరాజ్, రాజీవ్ భరద్వాజ్, జాతీయ ఫిజియోథెరపీ సంఘం అధ్యక్షులు డాక్టర్ సంజీవ్ కుమార్ చేతుల మీదుగా నంద్యాల జిల్లా శాఖ తరపున డాక్టర్ కాటసాని శివ బాలి రెడ్డి, డాక్టర్ రోహిణి విజయ్ స్వీకరించారు.
సదస్సుకు హాజరైన పుదుచ్చేరి మాజీ లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడీ వీరిని ప్రత్యేకంగా అభినందించారు. డాక్టర్ రోహిణి విజయ్ మాట్లాడుతూ ఈ జాతీయ స్థాయి సదస్సుకు కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారని తెలిపారు. డాక్టర్ శివ బాలి రెడ్డి మాట్లాడుతూ ఎలైడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ నేషనల్ కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ యజ్ఞ శుక్ల ఎన్. సి.ఎ.హెచ్.పి. 2021 యాక్ట్ ప్రకారం ఫిజియోథెరపిస్టులు తమ పేరు ముందు డాక్టర్ అని పెట్టుకోవచ్చని ఈ సదస్సులో. ప్రకటించారని తెలిపారు. ఈ సదస్సులో డాక్టర్ శివ బాలి రెడ్డి" ఫిజియోథెరపీ చికిత్సలో సైకాలజీ పాత్ర" పై పరిశోధన పత్రాన్ని సమర్పించారు. డాక్టర్ రోహిణి విజయ్ ఈ సదస్సులో ఒక వైజ్ఞానిక చర్చా కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఫిజియోథెరపీ సంఘ గౌరవ సలహాదారు, ఐఎంఎ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ జాతీయస్థాయి ఉత్తమ జిల్లా శాఖ పురస్కారం అందుకున్న నంద్యాల జిల్లా ఫిజియోథెరపీ సంఘ సభ్యులను అభినందించారు. భవిష్యత్తులో కూడా ప్రజా అవగాహన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. పరిశోధన పత్రం సమర్పించిన డాక్టర్ కాటసాని శివ బాలి రెడ్డిని, జాతీయ సదస్సులో వైజ్ఞానిక చర్చా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ రోహిణి విజయ్ లను ప్రత్యేకంగా అభినందించారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ.... అభిమానం చాటుకున్న దాదా బ్రదర్స్.



అభిమానం పెద వారికి ఆసరాగా నిలిచింది..

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**

దాదా బ్రదర్స్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే రవి చంద్ర కిషోర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొనిపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగిందని నంద్యాల వైసీపీ లీడర్స్ అధ్యక్షుడు ప్రతాపరెడ్డి తెలిపారు సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూనంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి జన్మదినం సందర్భంగా దేవనగర్ , శ్యామ్ నగర్ కు చెందిన పెద వారికి నిత్యావసర సరుకులు అందజేసిన దేవనగర్ బ్లడ్ దాదా , అతని సోదరుడు నజీర్ (కత్తి) , వారి మిత్రులు అందరూ కలిసి పంపిణీ చేయడం జరిగిందనినంద్యాల వైసిపి లీగల్ సెల్ అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా ప్రజలకు నిత్యావసర సరుకులను అందించారు , ఈ సందర్భంగా దాదా బ్రదర్స్ సేవ భావంతో వారు చేస్తున్న పనులను అభినందించారు.

## నా రాజీనామాను ఇంకా ఆమోదించలేదు: కవిత

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఎమ్మెల్సీ పదవికి కల్వకుంట్ల కవిత రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అయితే తాజాగా మీడియా చిట్ చాట్లో కవిత కీలక విషయాలు వెల్లడించారు. తన రాజీనామాను ఇంకా ఆమోదించలేదని ఆమె తెలిపారు. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అందుబాటులో లేరని చెప్పారు. రాజీనామాను ఆమోదించిన 6 నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని అంటున్నారు. నేను ఎన్నికైనప్పుడు ఆ సీటు 6 నెలలకు పైగా ఖాళీగానే ఉంది అవసరమైతే ఛైర్మన్ ను మళ్లీ కలుస్తా అని అన్నారు.

## అకాల వర్షాలతో మొక్కజొన్న రైతులు నష్టం %-% వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి

**ఆళ్ళగడ్డ నియోజకవర్గం:**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ




పంట ధర పతనం %-% రైతులకు ఆర్థిక దెబ్బ %-% కిషోర్ రెడ్డి కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి డిమాండ్ %-% కిషోర్ రెడ్డిఉల్లిపాయ పరిస్థితి మొక్కజొన్నకూ రాబోతుంది %-% కిషోర్ రెడ్డినంద్యాల జిల్లాలో 1.55 లక్షల ఎకరాలు మొక్కజొన్న సాగు ఉంది %-% కిషోర్ రెడ్డిఆళ్ళగడ్డ లో లారీ అసోసియేషన్ పేరుతో రైతులపై భారం %-% కిషోర్ రెడ్డిఅక్రమాలన్నీ అయిపోయాక రైతులతో వ్యాపారం %-% కిషోర్ రెడ్డి రైతుల పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలి %-% కిషోర్ రెడ్డి %-% కిషోర్ రెడ్డిరైతులను ఇబ్బంది పెడితే ఆందోళనలు తప్పవు %-% కిషోర్ రెడ్డి





# ప్రభాస్‌తో ప్రశాంత్‌వర్మ మూవీ

## జత కుదరిందంటూ మూవీ టాక్

జెట్ స్పీడ్‌లో దూసుకుపోతున్న రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. ఇప్పటికే మారుతి దర్శకత్వంలో హర్రర్ కామెడీగా రూపొందుతోన్న రాజాసాబ్ త్వరలో విడుదలకు సిద్ధమవుతుతండగా, సందీప్ రెడ్డి వంగా స్పిరిట్, ప్రశాంత్ నీల్ సలార్ పార్ట్ 2, హను రాఘవపూడి దర్శకత్వంలో పీరియాడికల్ వార్ డ్రామా ఫౌజీ, నాగ అశ్విన్ కల్కి పార్ట్2 సినిమాలు లైన్‌లో ఉన్నాయి. ఇదిలా ఉంటే.. మరో ఆసక్తికరమైన అప్డేట్ వినిపిస్తోంది. హనుమాన్ సినిమాతో దేశ వ్యాప్తంగా గుర్తింపు సంపాదించుకున్న దర్శకుడు ప్రశాంత్ వర్మ తో ప్రభాస్ కొత్త సినిమా త్వరలోనే ప్రారంభం కానుందని తెలుస్తోంది. కొంతకాలంగా సైలెంట్‌గా ఉన్న ప్రశాంత్ వర్మ ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రీ విజువలైజేషన్ పనులను పూర్తి చేశాడని ఇండస్ట్రీలో చర్చ సాగుతోంది. ప్రతి సీన్, ప్రతి క్యారెక్టర్, ప్రతి షాట్ ముందే డిజైన్ చేయబడి ఉన్నట్లు- సమాచారం. దీంతో షూటింగ్ ప్రారంభమైన తర్వాత కూడా ఈ ప్రణాళిక ప్రకారం సమర్థంగా పని చేయగలరని అంటున్నారు. ఈ సినిమాకు ప్రస్తుతం 'బ్రహ్మ రాక్షస్'అనే వర్కింగ్ -టైటిల్ వినిపిస్తోంది. అయితే, -టైటిల్ మారే అవకాశాలు కూడా ఉన్నట్లు- తెలుస్తోంది. ప్రస్తుతం ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రూపొందుతున్న 'హను-మాన్' సీక్వెల్ 'జై హను-మాన్' పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి. సినిమాటిక్ యూనివర్స్‌లో ఇది రెండవ పెద్ద చిత్రం కావడం విశేషం. సినిమా హిస్టరీ బుక్స్

కాంతార' ఫేం రిషబ్ శెట్టి హనుమంతుడిగా కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తోంది. ప్రభాస్ అభిమానులు ఆయన ఈ కొత్త సినిమాతో మరోసారి భారీ విజయాన్ని అందిస్తాడని ఆశగా ఎదురుచూస్తున్నారు. షూటింగ్ ప్రారంభం కాగానే మరిన్ని అధికారిక వివరాలు వెలువడే అవకాశముంది.






# కూలీ ఓఎస్‌టి విడుదల

రజనీకాంత్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన చిత్రం కూలీ. ఇటీ-వల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో నాగార్జున విలన్ పాత్ర పోషించారు. ప్రస్తుతం ఈ సినిమా అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా తెలుగుతో పాటు- తమిళం, మలయాళం కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. అయితే ఈ సినిమా నుంచి పాటలతో పాటు- వీడియోలను ఒక్కొక్కటిగా యూట్యూబ్ వేదికగా వదులుతున్నారు మేకర్స్. తాజాగా ఈ మూవీ నుంచి అభిమానులకు సర్‌ప్రైజ్ ఇస్తూ ఒకిజినల్ సౌండ్ ట్రాక్ విడుదల చేశారు.

# మిరాయ్.. మహాబలుడు కాపీయా

## తాజా వివాదం చక్కర్లు

తేజ సజ్జా హీరోగా, కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన 'మిరాయ్' సినిమా తెలుగు ఇండస్ట్రీలో సంచలనం రేపుతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన ఈ పాన్ ఇండియా చిత్రం మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో బాక్సాఫీస్ దగ్గర దూసుకుపోతోంది. ఈ మూవీ మంచి కలెక్షన్స్ దక్కించుకుంటుంది. తొలి రోజు రూ. 27.2 కోట్లు వసూళ్లు రాబట్టగా, రెండో రోజు రూ.28.4 కోట్లు-, మూడో రోజు రూ.81.2 కోట్ల వసూళ్లు రాబట్టింది. వారాంతం వరకు 'మిరాయ్' రూ.100 కోట్ల మార్క్ దిశగా దూసుకుపోతోంది. కథ, యాక్షన్ సీక్వెన్స్‌లు, విజువల్ ఎఫెక్ట్స్ గురించి ప్రేక్షకులు విశేషంగా చర్చిస్తున్నారు. అయితే సినిమా విజయం మధ్యలోనే సోషల్ మీడియాలో కొత్త వివాదం తెరపైకి వచ్చింది. నెటిజన్ రవి వల్లభనేని టీ-÷-వట్ చేస్తూ.. 'మిరాయ్' సినిమా 1969లో విడుదలైన సూపర్ స్టార్ కృష్ణ నటించిన 'మహాబలుడు' సినిమా మక్కీకి మక్కీ కాపీలా ఉందని కామెంట్ చేశారు. అంతే కాదు, ఆ సినిమా యూట్యూబ్ లింక్ కూడా షేర్ చేశారు. దీంతో ఈ అంశం వైరల్‌గా మారింది. ఈ క్రమంలో నెటిజన్లు రెండు వర్గాలుగా విడిపోయారు. కొందరు 'మిరాయ్ డైరెక్టర్ త్రివిక్రమ్ శిష్యుడిలా ఉన్నాడు అని అంటుండగా, మరి కొందరు మహాబలుడు, మిరాయ్‌లకు ఎలాంటి పోలిక లేదు. కథ, క్యారెక్టర్స్, సెంటిమెంట్ వేరు. ఇది కేవలం బురద జల్లడమే అని కొట్టిపారేస్తున్నారు. వివాదం ఒక వైపు కొనసాగుతుంటే, మరో వైపు సినీ ప్రముఖులు మాత్రం 'మిరాయ్' ని ప్రశంసిస్తున్నారు. ముఖ్యంగా

రామ్ గోపాల్ వర్మ చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది. రూ.400 కోట్ల బడ్జెట్ ఉన్న సినిమాల కంటే కూడా బెటర్‌గా ఉన్నాయని ప్రశంసించారు. మంచు మనోజ్ విలన్‌గా నటించడం తప్పు అనుకున్నానని, కానీ సినిమా చూసిన తర్వాత తనకే తానే చెంపదెబ్బలు కొట్టుకున్నానని సరదాగా టీ-÷-వట్ చేశారు.












టాలీవుడ్‌లో విడుదలకు సిద్ధంగా ఉన్న చిత్రం.. 'ఓజీ'. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమాపై హైప్ రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. ప్రియాంక అరుళ్ మోహన్ ఎంట్రీతో సినిమాపై క్రేజ్ మరింత పెరిగింది. ఇప్పటికే ప్రియాంక పై విడుదలైన సాంగ్స్, కొన్ని విజువల్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ మంచి బజ్ క్రియేట్ చేశాయి. తన గ్లామరస్ ప్రెజెన్స్‌తో పాటు, పవన్ కళ్యాణ్‌తో ఉన్న స్క్రీన్ కెమిస్ట్రీక్రి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. కాగా ఆమె ఇప్పుడు సినిమా ప్రచార కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ప్రియాంక తాజాగా ఓజి ప్రమోషన్స్ కోసం బయటికొచ్చి ప్రింట్ మీడియా, వెబ్ మీడియా లకు ఇంటర్వ్యూలు ఇస్తూ చిత్రంపై ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. దీంతో ఈ చిత్రం ప్రమోషన్ల అసలైన జోరు మొదలైందని చెప్పవచ్చు. ఇకపై ప్రియాంకతో పాటు- మిగతా ప్రధాన నటీ-నటు-లు కూడా ఈ ప్రమోషన్లలో భాగం కానున్నట్లు- సమాచారం. ఇక ఈ సినిమా

# పవన్ కళ్యాణ్ ఓజికి హైప్


## ప్రమోషన్స్‌లో బిజీగా ప్రియాంక అరుళ్

పాన్-ఇండియా లెవెల్‌లో తెరకెక్కుతున్న నేపథ్యంలో, ఇతర భాషల్లో కూడా ప్రమోషన్స్ ఎలా ఉంటాయన్నదే ఇప్పుడు ఫ్యాన్స్‌లో కుతూహలంగా మారింది. ముఖ్యంగా బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హాష్మీ ఇందులో కీలక పాత్ర పోషిస్తున్న సంగతి

తెలిసిందే. ఆయన ఎంట్రీతో ఓజికి హిందీ లోను మంచి మార్కెట్ ఏర్పడింది. అందుకే హిందీలో ప్రత్యేక ప్రమోషన్లు ఎ÷-లాన్ చేస్తున్నారా? అన్న ప్రశ్న ఇప్పుడు అభిమానుల్లో చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడిప్పుడే మొదలైన ప్రమోషన్లతో సినిమా హంగామా మరింత పెరిగేలా కనిపిస్తుంది. రాబోయే రోజుల్లో ఓజి టీ-మ్ నుంచి ఇంకా పెద్ద ప్రమోషనల్ ఈవెంట్స్, స్పెషల్ ఇంటర్వ్యూలు, మ్యూజిక్ ఈవెంట్, ప్రీ-రిలీజ్ ఫంక్షన్ లాంటివి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఈ ప్రమోషన్ లు కలిపి సినిమా కోసం ప్రేక్షకుల అంచనాలను మరింత ఎత్తుకు తీసుకెళ్లడం ఖాయం.

# ఓజి విడుదలకు ముందే సెన్సేషన్

## ఆస్ట్రేలియా, అమెరికాలో భారీగా బుకింగ్స్




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మాస్ యాక్షన్ ఎంటర్-టైనర్ ఓజిపై క్రేజు రోజుకూ ఆకాశాన్ని తాకుతోంది. టీజర్, గ్లింప్స్, పోస్టర్లు, పాటలు అంటూ వచ్చిన ప్రతి అప్డేట్‌కి భారీ రెస్పాన్స్ రావడం చూస్తుంటే, ఈ సినిమా మీద ఉన్న హైప్ ఏ రేంజ్‌లో ఉందో స్పష్టమవుతోంది. తెలుగులోనే కాకుండా, విదేశాల్లోనూ క్షఫ ఫీవర్ జోరుగా నడుస్తోంది. ఆస్ట్రేలియాలోని ప్రముఖ మెల్‌బోర్న్ థియేటర్‌లో టికెట్లు- నిమిషాల్లోనే సేల్ కావడం సినిమాపై భారీ అంచనాలను స్పష్టం చేస్తోంది. డిమాండ్ పెరగడంతో థియేటర్ యాజమాన్యం అదనపు షోలు ఎ÷-లాన్ చేస్తోంది. ఓ తెలుగు సినిమా అంత త్వరగా విదేశాల్లో టికెట్లు- అమ్ముడవడం చాలా అరుదైన విషయమే. అమెరికాలో ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. అక్కడి తెలుగు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. ఓవర్సీస్ మార్కెట్‌లో ఓ రేంజ్‌లో వసూళ్లు రాబట్టే అవకాశం ఉంది. ఇండియాలోనూ సినిమాపై మాస్ లెవెల్‌లో అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ వీడియోకి భారీ రెస్పాన్స్ రావడంతో ఇప్పుడు ట్రైలర్ కోసం ఫ్యాన్స్ ఆతృతగా ఎదురు చూస్తున్నారు. తాజా

సమాచారం మేరకు -ట్రైలర్‌ను సెప్టెంబర్ 18 లేదా 20న విడుదల చేయనున్నారు. దర్శకుడు సుజీత్ ప్రస్తుతం ట్రైలర్ కట్ మీద పూర్తి ఫోకస్ పెడుతున్నాడట. ఈ మూవీని అత్యాధునిక -టె-క్నికల్ స్టాండర్డ్స్‌తో రూపొందిస్తున్నారు. -ట్రైలర్ నుంచి థియేటర్ రిలీజ్ వరకూ ప్రమోషనల్ స్ట్రాటజీ అంతా పక్కా ప్లాన్‌తో చేస్తున్నారు. సెప్టెంబర్ 25 వరల్డ్‌వైడ్ థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. దసరా సీజన్‌ను టార్గెట్ చేస్తూ రిలీజ్ చేయడం, సినిమాకు కలిసొచ్చే అవకాశం ఉంది. ఈ దసరాకి బాక్సాఫీస్‌ను షేక్ చేయడానికి సిద్ధమవుతోంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,